ప్రజాశక్తి
శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు

శుక్రవారం
జనవరి - 5
2018
12 పేజీలు

సిపిఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్ర రాజగోపాల్



ప్రజాశక్తి - నెల్లూరు ప్రతినిధి
విడవలూరులో 6,7 తేదీల్లో జరిగే సిపిఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి చంద్ర రాజగోపాల్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గురువారం ఆయన స్థానిక సిపిఎం కార్యాలయంలో మాట్లాడుతూ 6వ తేదీ ఉదయం 9గంటలకు సభ ప్రారంభమవు తుందన్నారు. ఈసభకు ఆయా శాఖా కార్యదర్శులు ప్రతినిధులను తప్పక తీసుకురావాలని తెలిపారు. సాయంత్రం ర్యాలీ నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ మహాసభలకు సిపిఎం కేంద్ర కమిటీ కార్యదర్శివర్గ సభ్యులు వి.శ్రీనివాసరావు, ం ా ష్ట్ర కార్యదర్శి పి.మధు హాజరవుతారని తెలిపారు. 7వ తేదీ సాయంత్రం 6గంటలకు బహిరంగ సభ జరుగుతుందని పేర్కొన్నారు. రెండ్రోజులు జరిగే ఈసభలకు ప్రతినిధులు తప్పక హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

సిఎం పర్యటన ఖరారు

6న జిల్లాకు రాక
విఎస్ యూనివర్సిటీ భవనాలు ప్రారంభం
కోడూరుపాడులో 'జన్మభూమి-మా ఊరు' భారీగా ఏర్పాట్లు



ఏర్పాట్లను పరిశీలిస్తున్న జెసి ఇంతియాజ్, తదితరులు

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి
వ ం ు ఖ ్య వ ం ం ్ర తి ఎన్.చంద్రబాబునాయుడు జిల్లా పర్యటన ఖరారైంది. రేపు జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో పాల్గొననున్నారు. వెంకటాచలం మండలం కాకుటూరు విక్రమ సింహపురి యూనివర్సీటీ భవన సముదాయాన్ని ప్రారంభిస్తారు. అందుకు సంబంధించిన మినిట్ టు మినిట్ ప్రోగ్రాం ఖరారైంది. 6 వతేది ఉదయం 10.40 నిమిషాలకు విజయవాడలోని ఆయన నివాసం నుండి హెలికాప్టర్‌లో బయలుదేరి 10.55కి గన్నవరం విమానాశ్రయానికి వస్తారు. అక్కడ నుంచి ప్రత్యేక విమానంలో 11 గంటలకు బయలుదేరి 11.45 నిమిషాలకు రేణిగుంట విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడ నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి 12.30 గంటలకు వెంకటాచలం మండలం కాకుటూరు విక్రమ సింహపురి యూనివర్సీటీ చేరుకుంటారు. అక్కడ నూతనంగా నిర్మించిన భవన సముదాయాన్ని ప్రారంభిస్తారు. 1.15 గంటల వరకు యూనివర్సీటీలో వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారు. అక్కడ నుంచి హెలికాప్టర్‌లో 1.30 గంటలకు నెల్లూరు రూరల్ మండలం కోడూరుపాడు గ్రామానికి చేరుకుంటారు. 1.30 నుంచి 2 గంటల వరకు సంక్రాంతి సంబరాల్లో పాల్గొంటారు. 2నుంచి 4.30 గంటల వరకు జన్మభూమి- మా ఊరు గ్రామ సభలో పాల్గొంటారు. 4.45 నిమిషాలకు అక్కడ నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి 5.20 గంటలకు రేణిగుంట విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడ నుంచి 6.10 గంటలకు ప్రత్యేక విమానంలో గన్నవరం వి వ ా నా ్ర శ ా య ా ని కి చేరుకుంటారు. అక్కడ నుంచి రోడ్డు మార్గాన సిఎం క్యాంపు ఆఫీసుకు వెళతారు.

4లో

రూ.2లకే మినరల్ వాటర్
12లో

సమస్యల పరిష్కారం కోసమే 'జన్మభూమి'
4లో



మాట్లాడుతున్న మంత్రి సోమిరెడ్డి

ఆకట్టుకుంటున్న వైజ్ఞానిక ప్రదర్శన
సి.ఎస్.లో

సిఐటియు నాయకుడు కృష్ణయ్య మృతి
12లో

ఆపరేషన్ సంకల్ప్

పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేకం
35 రోజులు ప్రత్యేక యాక్షన్‌ప్లాన్
'డి' గ్రేడ్ పై ప్రత్యేక దృష్టి

నెల్లూరు సిటీ ప్రతినిధి:ఈ ఏడాది పదో తరగతి పరీక్షలలో పాస్‌పర్సంటేజీని పెంచేందుకు జిల్లా విద్యాశాఖ కరసరత్తు ప్రారంభించింది. పదో తరగతి విద్యార్థులను నాలుగు గ్రేడ్లు (ఎ,బి,సి,డి)గా విభజించింది. 35 రోజుల ఈ ప్రత్యేక యాక్షన్ ప్లాన్ విధి విధానాలను వెల్లడించింది. రెండో తేదీ నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో ఆపరేషన్ 'సంకల్ప్' అమలవుతోంది. యథాతథంగా రోజువారీ పిరియడ్లు నిర్వహిస్తూనే రోజుకో సబ్జెక్టుపై పరీక్షలు జరుగుతున్నాయి. డి గ్రేడ్‌లో ఉన్న 3 వేల మంది విద్యార్థులపైనా ప్రత్యేక దృష్టి పెట్టినట్లు సమాచారం.



పదో తరగతిలో పాస్ పర్సంటేజీని పెంచేందుకు జిల్లా విద్యాశాఖ కసరత్తు ప్రారంభించింది. ఆపరేషన్ 'సంకల్ప్' పేరుతో విధి విధానాలను రూపొందించింది. ఈ నెల మూడో తేదీ నుంచి 35 రోజుల పాటు ప్రత్యేక యాక్షన్ ప్లాన్‌ను అమలు చేస్తోంది. యథాతథంగా ప్రతి రోజూ పిరియడ్లు నిర్వహిస్తూనే ఎంపిక చేసిన సబ్జెక్టులపై ప్రతి రోజూ పరీక్షలు నిర్వహిస్తుంది. గతంలో చిత్తూరు జిల్లాలో అమలు చేసిన ఈ విధానం సత్ఫలితాలను ఇవ్వడంతో డిఇఒ శ్యామ్యూల్ ఈ జిల్లాలోనూ అమలుకు శ్రీకారం చుట్టారు.

జిల్లాలో 20 వేల మంది విద్యార్థులు

జిల్లాలో ఈ ఏడాది ప్రభుత్వ, ఎయిడెడ్, జెడ్‌పి పాఠశాలల్లో 20 వేల మంది విద్యార్థులు పదో తరగతి విద్య నభ్యసిస్తున్నారు. విద్యార్థి ఉన్నత శిఖరాలకు అధిరోహించేందుకు పదో తరగతి తొలిమెట్టు అలాంటి. ఇది దాట గల్గితే తర్వాత మెట్టు అధిగమించాలనే ఆశ కలుగుతుందనే ఆలోచనతో జిల్లా విద్యాశాఖ కసరత్తు ప్రారంభించింది. ప్రతి రోజూ యథాతథంగా 1 నుంచి 6 పిరియడ్లు జరుగుతాయి. అధనంగా రెండు పిరియడ్లు ఆ రోజు ఎంపిక చేసిన సబ్జెక్టును చదివిస్తారు. ఆపై సాయంత్రం 4.30 నుంచి 5.30 వరకూ పరీక్ష నిర్వహిస్తున్నారు.

రోజుకో సబ్జెక్ట్

ఏడు సబ్జెక్టులలో ఒక్కో సబ్జెక్టును ఐదు పార్టులుగా విభజించారు. రోజుకో సబ్జెక్టును ఎంపిక చేశారు. ఆ ఎంపిక చేసిన సబ్జెక్టుపై

మిగతా 4లో



జన్మభూమి లోగోను ఆవిష్కరిస్తున్న ఎంఎల్ఎ పోలంరెడ్డి

ప్రజల భాగస్వామ్యంతోనే జన్మభూమి విజయవంతం : పోలంరెడ్డి

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

ప్రజల భాగస్వామ్యంతోనే జన్మభూమి కార్యక్రమాలు విజయవంతమవుతాయని కోవూరు ఎంఎల్ఎ పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి తెలిపారు. మండలంలోని పల్లిపాడు గ్రామంలో గురువారం 5వ విడత జన్మభూమి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యవంతమైన, ప్రశాంతమైన జీవితాలు గడపాలని ప్రధానమంత్రి నరేంద్రమోడి స్వచ్ఛభారత్ ప్రవేశపెట్టారని తెలిపారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలని ఆత్మగౌరవం పేరుతో బహిరంగ మలవిసర్జన చేయకూడదని, ప్రతి ఇంటికి మరుగుదొడ్డి నిర్మించుకొని మహిళలు ఆత్మగౌరవాన్ని కాపాడుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ రావిళ్ల వీరేంద్రచౌదరి. ఆత్మగౌరవం ప్రత్యేక అధికారి రాజేశ్వరి, డిఇ నిరంజన్‌రెడ్డి, తాహశీల్‌రారు మధు సూదనరావు, ఎంపిడిఒ వెంకటేశ్వరరావు. ఇఒపిఆర్‌డి జలజాక్షి, సర్పంచ్ జయరామయ్య, ఎంపిటిసి చింతపంటి వెకటరమణయ్య, అవ్వార ఏడుకొండలు, దేవిరెడ్డి రవీంద్రరెడ్డి, కోఆర్డినేటర్ సుస్మిత, ఎస్ఇ కృష్ణారెడ్డి, హౌసింగ్ ఎఇ దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

ఎస్‌టిలకు ఇంటిస్థలాలు, భూములివ్వాలని సిపిఎం వినతి

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

మండలంలోని గిరిజన కుటుంబాలకు ఇంటి స్థలాలు, ఇళ్లు, భూములు కల్పించాలని సిపిఎం మండల కార్యదర్శి టి.వి.వి.ప్రసాద్ ఎంఎల్ఎకి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో గిరిజనులకు అనేకమందికి ఇంటి స్థలాలు లేక చెరుకట్టల పైన, బస్టాండ్లలో జీవనం సాగిస్తున్నారని ఆవేదన చెందారు.

గిరిజనుల కష్టాలు అధికారపార్టీ నాయకులకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. జన్మభూమి తదితర కార్యక్రమాలతో సమయం వృథా చేస్తున్నారని విమర్శించారు.

పెన్నా పొర్లుకట్టపై 10 ఏళ్లకు ముందునుంచే నివాసాలుంటున్న గిరిజనుల పరిస్థితి టిడిపి నాయకులకు అర్థం కాకపోవడం విడ్డూరమని పేర్కొన్నారు. నిరక్ష్య రాస్యతతో, ఇంటిస్థలాలు, రేషన్‌కార్డులు లేక అనేక కష్టాలు పడుతున్నా రన్నారు. ఎంఎల్ఎ చొరవ తీసుకుని గిరిజనులకు ఇంటిస్థలాలు, రేషన్‌కార్డులు, భూములు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

పశుగ్రాస కేంద్రాలతో ప్రయోజనం : సోమిరెడ్డి

ప్రజాశక్తి - ముత్తుకూరు

రైతులు ఆర్థికాభివృద్ధికి పశుగ్రాస క్షేత్రాలను ఏర్పాటు చేసుకోవాలని వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి సూచించారు. గురువారం మండలంలోని మామిడిపూడి, తాళ్లపూడి పంచాయతీల్లో జన్మభూమి మా ఊరు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా తాళ్లపూడిలో పశు సంవర్ధక శాఖ ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల ఆర్థికాభివృద్ధిని పెంచాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తోందన్నారు. అందులోభాగంగానే పాడిపరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం అనేక సబ్సిడీలు ఇస్తుందన్నారు. ప్రతి రైతు పచ్చి మేతలను గేదెలకు, ఆవులకు మేతగా ఉపయోగించడం వల్ల పాల దిగుబడి పెరుగు తుందన్నారు. అందువల్ల రైతు ఆర్దికంగా అభివృద్ధి చెందవచ్చున్నారు. అనంతరం పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు భరత్ రమేష్ మాట్లాడుతూ పశుగ్రాస భద్రతా విధానంపై, క్షీరసాగర పథకం, మనకోడి పథకాలను



మాట్లాడుతున్న మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

రైతులకు వివరించారు. ఈ సందర్భంగా 41 గేదెలకు గర్భకోశ వ్యాధులకు సంబంధించి వైద్యపరీక్షలు జరిపారు. 72 దూడలకు నట్టల నివారణ ద్రావణాన్ని తాగించారు. ఈ కార్యక్రమంలో సహాయ సంచాలకులు టి. సోమయ్య, పశువైద్యులు శ్రీలక్ష్మి, గోపాలమిత్రలు పాల్గొన్నారు.

గ్రామాల్లో జన్మభూమి సభలు



జన్మభూమి ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, ప్రజలు

ప్రజాశక్తి-పొదలకూరు

మండలంలోని విరువూరు, చాటగొట్ల, మర్రిపల్లి గ్రామాల్లో గురువారం జన్మభూమి–మా ఊరు కార్యక్రమాలు జరిగాయి. చాటగొట్ల గ్రామంలో తహశీల్దార్ అన్నదాత నిర్మలానందబాబా ఆధ్వర్యాన జరిగింది. ఈ సందర్భంగా పింఛన్ల లబ్ధిదారులను ఎంపిక చేశారు. రేషన్ కార్డులను, చంద్రన్న కానుకలు అందజేశారు. ఆత్మగౌరవం కార్యక్రమం కింద ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లు ఉపయోగించుకోవాలని సూచించారు. పలువురి నుంచి తీసుకున్న అర్జీలను పరిశీలించి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు. గోపాలయ్య, సురేష్‌కుమార్‌యాదవ్, సర్పంచ్ వెంకటయ్య పాల్గొన్నారు. విరువూరు గ్రామంలో ఎంపిడిఒ నాగేంద్రబాబు ఆధ్వర్యాన జరిగింది. రేషన్ కార్డులను, చంద్రన్న కానుకలు అందజేశారు. ఆటల పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ సురేష్‌కుమార్‌రెడ్డి, చిన్నా పాల్గొన్నారు. మర్రిపల్లిలో ఇఒపిఆర్‌డి నారాయణరెడ్డి ఆధ్వర్యాన సభ జరిగింది. రేషన్ కార్డులను, చంద్రన్న కానుకలు అందజేశారు. సర్పంచ్ కోసూరు అంకమ్మ, వెంపులూరు పుల్లయ్యగౌడ్, కె.సుబ్రమణ్యం, గోపాలయ్య తదితరులు పాల్గొన్నారు.

వెంకటాచలం: ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఐదవ విడత జన్మభూమి మాఊరు కారక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వెంకటాచలం విస్తరణ అధికారి రవింద్రబాబు పేర్కోన్నారు. వెంకటాచలం మండలంలోని పాలిచర్లపాడు గ్రామంలో గురువారం జరిగిన జన్మభూమి మాఊరు కార్యక్రంలో పాల్గోని ఆయన మట్లాడారు. ప్రభుత్వం జన్మభూమి కారక్రమం ద్వారా ఎవరికైతే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందలేదో వారి నుండి అర్జీలు స్వీకరిస్తుందని తెలిపారు. తద్వారా వారి సమస్యలను ఆన్‌లైన్ చేసి పరిష్కరించేందుకు కృషి చేస్తారని తెలిపారు. తొలుత సిఎం సందేశాన్ని చదివి వినిపించారు. అనంతరం జన్మభూమి ప్రతిజ్ఞ చేయించారు. అదేవిధంగా కనుపూరులో గ్రామంలో తహశీల్దార్ సోమ్లానాయక్ ఆధ్వర్యంలో అట్రంవారి కండ్రిగ గ్రామంలో గ్రామంలో ఎంపిడిఓ మధుసూదన్‌రావు అర్యంలో జన్మభూమి కార్యక్రమం నిర్వహంచారు. ఆయా శాఖల అధికారులు పథకాలను వివరించారు. అనంతరం ప్రజల నుండి ఇచ్చిన అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

మనుబోలు: జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా మనుబోలులో గురువారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి నాగార్జున్‌రెడ్డి మాట్లాడుతూ జన్మభూమితో సమస్యలు



మనుబోలులో ర్యాలీ చేస్తున్న అధికారులు

తీరుతాయని తెలిపారు. జన్మభూమి కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని కోరారు. గ్రామస్తులకు మరుగుదొడ్ల వాడకంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పిడి హైమావతి, విఆర్ఎ శంకర్ పాల్గొన్నారు.

నేడు మంత్రి పర్యటన

ప్రజాశక్తి-వెంకటాచలం

నేడు వెంకటాచలం మండలంలో రాష్ట్ర వ్యసాయశాఖ మంత్రి సోమిరెడ్డి చంద్ర మోహన్‌రెడ్డి పర్యటిస్తారని మంత్రి కార్యలయ సిబ్బంది తెలిపింది. మండలంలోని ఇడిమేపల్లి గ్రామంలో జరుగు జన్మభూమి మాఊరు కార్యక్రమంలో ఉదయం 10 గంటలకు పాల్గొని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకు స్థాపనలు, ప్రారం భోత్సవాలు చేయనున్నారు. అనంతరం మధ్యహ్నాం 12 గంటలకు మనుబోలు మండలం పిడూరుపాళెం గ్రామం, 3 గంటలకు వీరంపల్లి గ్రామాల్లో జరుగు జన్మభూమి కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు.



మాట్లాడుతున్న డిఎల్‌పిఒ వీరయ్యచౌదరి

మరుగుదొడ్లతో రోగాలు దూరం

ప్రజాశక్తి-మనుబోలు

మరుగుదొడ్ల వాడకంతో రోగాలు దూరమవుతాయని డిఎల్‌పిఒ వీరయ్యచౌదరి అన్నారు. మండలంలోని కాగితాలపూరు లో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డంపింగ్ యార్డులను ఏర్పాటు చేసి పంచాయతీలు అదనపు ఆదాయాన్ని పొందవచ్చున్నారు. చెత్త రహిత గ్రామాలుగా అభివృద్ధి చేయాలని కోరారు. పన్నులను సకాలంలో చెల్లించి పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో తహశీల్దార్ లీలారాణి, సర్పంచ్ శైలజ, ఎంపిటిసి రమాదేవి, వెడిచర్ల వెంకటరమణారెడ్డి, వైద్యాధికారి డాక్టర్ ఏడుకొండలు, ఇఒపిఆర్‌డి శేఖర్, ఎఒ శేషగిరి పాల్గొన్నారు. అదేవిధంగా చెర్లో పల్లి గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఎంపిడిఒ శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు. గ్రామస్తుల నుంచి అర్జీలను సేకరించారు.

యువత తరలి రావాలని వినతి

మనుబోలు: నెల్లూరు టౌన్‌హాల్లో శుక్రవారం ఉదయం పది గంటలకు జరిగే జగనన్న కోసం కార్యక్రమానికి యువజనులు తరలిరావాలని వైసిపి రాష్ట్ర యువజన కార్యదర్శి కడివేటి చంద్రశేఖర్‌రెడ్డి కోరారు. ఆయన మనుబోలులో మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి యువజనులతో పార్టీని పటిష్టం చేసేందుకు కృషి జరుగుతుందని తెలిపారు. యూత్ నాయకులతో సమావేశం నిర్వహిస్తు న్నామని తెలిపారు. కార్యక్రమానికి ఎంఎల్ఎలు కొడాలి నాని, రోజా, ఎంపిలు రాజమోహన్‌రెడ్డి, వరప్రసాద్, రామకృష్ణారెడ్డి హాజరవుతారని తెలిపారు.

ఆత్మగౌరవంపై ర్యాలీ

ప్రజాశక్తి-పొదలకూరు

మండలంలోని తాటిపర్తి వై.కె.కె. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం జన్మభూమి–మా ఊరు కార్యక్రమంలో భాగంగా ఆత్మగౌరవం కార్యక్రమం కింద విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ సెంటర్‌లో మానవహారం నిర్వహించారు. ఆత్మగౌరవం ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం రవిప్రసాద్ మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లను వినియోగించుకోవాలని సూచించారు. ఇతరులను చైతన్యం చేసే సామాజిక బాధ్యత తీసుకోవాలని కోరారు. తాటిపర్తిని ఆరోగ్యవంతమైన గ్రామంగా తీర్చిదిద్దాలని కోరారు. కార్యక్రమంలో ఒడిఎఫ్ కార్యక్రమాల సమన్వయకర్త షాజిదా బేగం, వ్యాయామ ఉపాధ్యాయులు పి.శ్రీనివాసులు, ఉపాధ్యాయులు రమణయ్య, ప్రభాకర్, శ్రీనివాసులు, మస్తాన్‌బాబు, కనకలక్ష్మి, హిమబిందు, హజరత్‌బాబు, శిరీషా పాల్గొన్నారు.



ర్యాలీ చేస్తున్న విద్యార్థులు

దోమలపై దండ(గ)యాత్ర!

రోగాలు ఉధృతం, విలవిలలాడుతున్న ప్రజలు , ప్రచార ఆర్భాటానికే పరిమితం

బుచ్చిరెడ్డిపాళెం, ప్రజాశక్తి : దోమల నిర్మూలనకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దోమలపై దండయాత్ర కార్యక్రమం దండగ యాత్రగా మారింది. ఇటీవల ఈ విషయంపై ప్రచారం ఆర్భాటం చేసిన అధికారులు, నేతలు ఆ తర్వాత పట్టించుకోలేదు. దాంతో దోమలు విజృంభించి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. బుచ్చితో పాటు గ్రామీణ ప్రాంతాల్లోనూ దోమల బెడద తీవ్రమవుతోంది. సాయంత్రం అయితే దోమలు ప్రజలపై దండయాత్ర చేస్తున్నాయి. గ్రామాలు, పట్టణ ప్రాంతంలో కాలువలు పూడుకుని పోవడం, మురుగునీరు నిలిచిపోవడమే దోమల విజృంభణకు కారణం. పారిశుధ్యం క్షీణించి దోమలు మరింతగా ఉధృతమవుతున్నాయి. పట్టణంలో ఎక్కడ చూసినా కొబ్బరి బోండాలు, పాత టైర్లు, చెత్త, చెదారం పేరుకుపోయి కుక్కలు, పందులకు ఆవాసాలుగా మారాయి. దోమల నివారణకు ఒకప్పుడు కాలువల్లో బ్లీచింగ్ చల్లడం, ఫాగింగ్ చేయడం, మురుగునీటి కాలువల్లోనూ నీరు నిల్వ ఉన్నచోట దోమల లార్వాలను అరికట్టేందుకు గంబూసియా చేపలను వదలిపెట్టడం వంటి చర్యలు చేపట్టేవారు. దీనితో పాటు ప్రభుత్వ పరంగా మలేరియా పీడిత గ్రామాలలో దోమతెరలు పంపిణీ చేయడంతో పాటు వాటి వినియోగంపై అవగాహన కల్పించేవారు. కానీ ఇప్పుడు ఆ చర్యలన్నీ అటకెక్కిపోయాయి. దోమల నియంత్రణ తూతూ మంత్రంగా చేపడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. దీనిపై అధికారులు దృష్టిసారించాలని ప్రజలు కోరుతున్నారు.


రోడ్డు పక్కన పారేసి ఉన్న కొబ్బరి బొండాలు

రోగాల బారిన ప్రజలు : దోమల కారణంగా ఫైలేరియా, మలేరియా వంటి వ్యాధులు ప్రభలుతున్నాయి. జ్వరాలు డెంగీ వంటి వాటితో పాటు దద్దుర్లు, దురదలు, అలర్జీ వంటి రుగ్మతలతో అవస్థలు పడుతున్నారు. దోమల బారిన పడకుండా ఉండేందుకు దోమల బ్యాట్లు, మస్కిటో కాయిల్స్ వంటి వాటకి అదనంగా ఖర్చు చేయాల్సి వస్తోంది. వీటి వినియోగం వల్ల సైడ్ ఎఫెక్ట్స్ వస్తాయని నిపుణులు హెచ్చరిస్తున్నా భయపడుతూనే వీటిని ఆశ్రయిస్తున్నారు. ఇకనైనా ప్రభుత్వం, ఆరోగ్యశాఖ, పంచాయతీ అధికారులు దోమల నివారణకు చర్యలు తీసుకుని ప్రజలను కాపాడాల్సి ఉంది.

ఫేక్ కాల్‌తో రాత్రంతా జాగారం

మనుబోలు: మనుబోలులో వరుస చోరీలతో ప్రజలు హడలెత్తిపోతున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం రాత్రి కోదండరామాపురానికి చెందిన ఓ మహిళ పోలీసులకు ఫోన్ చేసింది. మా వీధిలో దొంగలు జొరబడ్డారని, తమకు భయంగా ఉందని పేర్కొంది. దాంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఎస్ఐ , సిబ్బంది ఆ ప్రాంతంలో మోహరించారు. వీధిలో వారిని నిద్ర లేపి ప్రతి ఇంటిని క్షుణ్ణంగా పరిశీలించారు. ఫోన్ చేసిన మహిళతో పాటు భర్తను ప్రశ్నించడంతో వారు పొంతన లేని సమాధానం చెప్పారు. అని ఫేక్ కాల్ అని పోలీసులు అర్థం చేసుకున్నారు. ఉద్దేశ్యపూర్వ కంగా ఈ ఫోన్ చేశారని వారు తేల్చుకున్నారు. తప్పుడు సమా చారంతో పోలీసులను, గ్రామస్తులను వారు ఇబ్బంది పెట్టారు. ఫేక్ కాల్‌తో రాత్రంతా పోలీసులకు జాగారం తప్పలేదు. ఫేక్ కాల్ చేసి ఆటపట్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

శ్రీసిటీలో సిమ్స్ ఆస్పత్రి

తడ: చెన్నైకు చెందిన ఎస్ఆర్ఎం ఇన్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్(సిమ్స్) సంస్థకు చెందిన ప్రత్యేక మెడికల్ కేర్ సెంటర్ శ్రీసిటీలో ఏర్పాటు కానుంది.ఇందుకు సంబంధించి గురువారం జిల్లా కలెక్టర్,ఎస్పీ సమక్షంలో శ్రీసిటీ ఎండీ రవీంద్ర సన్నా రెడ్డి,సిమ్స్ హస్పిటల్స్ వైస్ ప్రెసిడెంట్ రాజు శివస్వామి లాంచనంగా అవగాహనా ఒప్పందం కుదుర్చుకున్నారు.ఈ సందర్భంగా రాజు శివస్వామి మాట్లాడుతూ భారీ పరిశ్రమలకు నెలవైన శ్రీసిటీలో అంతర్జాతీయ స్థాయి వైద్యసేవల కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు.మెడికల్ సెంటర్ ద్వార అన్ని రకాల వైద్య సేవలతో పాటు ఎమర్జన్సీ కేర్,ట్రామా కేర్ వైద్య సేవలు అందిస్తామన్నారు.డాక్టర్లు,నర్సింగ్ సిబ్బంది 24 గంటలు అందుబాటులో వుంటారని తెలిపారు.శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ రవి సన్నా రెడ్డి మాట్లాడుతూ మౌలిక వసతులు, సౌకర్యాలు,కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రపంచశ్రేణి వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.

వ్యక్తి దారుణహత్య

వివాహేతర సంబంధమే కారణం

కోట: వివాహేతర సంబంధం సోదరుల మధ్య చిచ్చు పెట్టి చివరకు ఒకరి హత్యకు దారి తీసింది. ఈ సంఘటన కోట మండలం కేశవరం పంచాయతీ రామాపురంలో బుధవారం రాత్రి జరిగింది. స్థానికులు. పోలీసుల కథనం మేరకు.. గ్రామానికి చెందిన చిట్టేటి శ్రీనివాసులు(29), చిట్టేటి చెంగయ్య వరుసకు అన్నదమ్ములు. శ్రీనివాసులుకి వివాహం కాలేదు. చెంగయ్యకు వివాహమై ఇద్దరు పిల్లలు. చెంగయ్య భార్యతో శ్రీనివాసులు అక్రమ సంబంధం పెట్టుకున్నాడు. వారిమధ్య సంబంధం విషయమై చెంగయ్య కుటుంబంలో కలతలు రేగాయి. చెంగయ్యకు భార్యతో నెలరోజుల క్రితం వివాదం చెలరేగింది. దాంతో ఆయన భార్య ఇంట్లో నుంచి వెళ్లిపోయింది. దాంతో చెంగయ్య తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు. శ్రీనివాసులు కారణంగా కుటుంబంలో కలతలు రేగాయని కక్ష పెంచుకున్నాడు. బుధవారం రాత్రి శ్రీనివాసులు స్నేహితులతో కలిసి మద్యం సేవించి ఇంటికి వెళ్తున్నాడు.

చెంగయ్య మార్గమధ్యంలోనే కాపు కాశాడు. శ్రీనివాసులు ఇంటికి సమీపాన ఒక్కసారిగా విరుచుకుపడి కత్తితో ఇష్టానుసారం పొడిచి హతమార్చాడు. దాంతో శ్రీనివాసులు అక్కడికక్కడే మృతి చెందాడు. హంతకుడు చెంగయ్య పోలీసులకు లొంగిపోయినట్లు తెలిసింది. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

భృతి కోసం ఎదురుచూపు

ప్రజాశక్తి-కావలిరూరల్

వేట విరామ సమయంలో మత్స్యకారులకు ఇచ్చే భృతిపై నీలినీడలు కమ్ముకున్నాయి. ఏటా భృతి చెల్లించడంపై మత్స్యశాఖ మీనమేషాలు లెక్కిస్తోంది. మత్స్యశాఖ అధికారుల ఉదాసీన వైఖరితో వారికి గతేడాది భృతి అందలేదు. ఆ మూడు నెలలు వారు తిండికోసం పడరాని పాట్లు పడ్డారు. కావలి మండలంలోని నందెమ్మపురం , కొత్తనందెమ్మపురం, చిన్నపట్టపు పాళెం, పెద్దపట్టపుపాళెం, కొత్తసత్రం, పెద్దరాముడుపాళెం, చిన్నరాముడుపాళెం, కరేటి వారిపాళెం, శ్రీరాంపురం, ఇందిరానగర్, తుమ్మల పెంట, తుమ్మలపెంట పట్టపుపాళెం, చిననట్టు, పెద్దనట్టు, ఒట్టూరు, లక్ష్మీపురం, వెంకటేశ్వరపురం గ్రామా ల్లో మత్స్యకారులున్నారు. సుమారు 21 మత్స్యకార గ్రామాలు న్నాయి. 2800 మంది మత్స్యకారులు వేటమీదనే ఆధారపడి జీవిస్తున్నారు. బోగోలు మండలంలో తొమ్మిది మత్స్యకార గ్రామాలున్నాయి.జువ్వలదిన్నె పట్టపుపాళెం, పాత కడపాళెం, కొత్తకడపాళెం, పాత బంగారుపాళెం, కొత్తబంగారుపాళెం, తాటిచెట్లపాళెం, పాతపాళెం, అలిచెర్లపాళెం మత్స్యకార గ్రామాలున్నాయి. 1200 మంది వేటమీద ఆధారపడి జీవిస్తున్నారు. 60శాతం మందికి వేట విరామభృతి అందింది. మిగిలిన 40శాతం మందికి అందలేదు. ప్రతి సంవత్సరం మే నెల నుంచి జులై 10 వరకు ప్రభుత్వం వేట విరామం ప్రకటిస్తుంది. ఆ సమయంలో చేపలు గుడ్లు పెట్టి పొదిగే సమయం. ఆ సమయంలో వేట నిషేధిస్తారు. అదేవిధంగా తుపాన్‌ల సమయంలో వేటను నిషేదిస్తారు. వేట నిషేధం సమయంలో ఒక్కో కుటుంబానికి రూ. 4వేలు చొప్పున భృతి చెల్లించాలి. గత రెండేళ్లుగా వీరికి భృతి ఇవ్వడంలేదు. సముద్రంలో వేట చేసే మత్స్యకారులకు ప్రభుత్వం గుర్తింపుకార్డులిస్తుంది. కార్డుల ఆధారంగా భృతి అందజేస్తుంటారు. అందరికి కూ డా గుర్తింపుకార్డులు ఇవ్వకపోవడం గమనార్హం. గతేడాది ఏడాది వేట విరామం ప్రకటించారు.

వంద రోజుల విరామం అనంతరం వేట ప్రారంభమైంది. నవంబరులో కూడా తుపాన్ కారణంగా వేటకు వెళ్లొద్దని హెచ్చరికలు జారీ చేశారు. ఏడాది ముగిసినా ఇంతవరకు విరామసమయంలో ఇచ్చే భృతి ఇవ్వలేదు. మొత్తం రెండు మండలాల్లో వెయ్యి కుటుంబాలకు పైగా భృతి అందలేదని తెలుస్తోంది. వేట విరామంపేరుతో దాని కోసం వారు అధికారుల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. ఎవరైనా ఫిర్యాదు చేస్తే ఒకరిద్దరికి భృతి బ్యాంక్ అకౌంట్‌లో జమచేస్తున్నారు. దీనివలన గ్రామాల్లో మత్స్యకారుల మధ్య వివాదాలు చెలరేగుతున్నాయి. అధికారులే వారిమధ్య ఘర్షణలకు కారణమవుతున్నారు. ఇటీవల మత్స్యకార నాయకులు మాజీ ఎంఎల్ఏ బీద మస్తాన్‌రావును దీనివిషయమై నిలదీశారు. దానికి ఆయన ఈ విషయమై మత్స్యశాఖ అధికారులతో మాట్లాడారు. గుర్తింపు కార్డు ఉన్న వారికే కాకుండా సముద్రంపై ఆధారపడి జీవిస్తున్న వారందరికి భృతి అందించాల్సి ఉంది.

కాలువలో మృతదేహం

ప్రజాశక్తి - కోవూరు

కాలువలో పడి గుర్తుతెలియని వ్యక్తి మృతిచెందాడు. ఈ సంఘటన కోవూరు మండలం పడుగుపాడు చంద్రమౌళి కాలనీ వద్ద గురువారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు జమ్మిపాలెం వెళ్లే రోడ్డువద్ద కాలువలో ఓ గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం ఉందని స్థానికులు గుర్తించారు. దాంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడు 55 సంవత్సరాల వయసు కలిగి తెలుపురంగు చొక్కా, నీలిరంగు ఫ్యాంటును ధరించి ఉన్నాడు. సాయంత్రానికి పోలీసులు మృతుడి ఆచూకి కనుగొన్నారు. మృతుడు కోవూరు కోనేటి కయ్యలు ప్రాంతానికి చెందిన కల్లూరు శ్రీహరి అని గుర్తించారు. పడుగుపాడులోని బార్‌లో పనిచేస్తుంటాడని తెలుస్తోంది. ఫిట్స్ రోగం ఉందని పోలీసులు చెప్పారు. కాలువ వద్దకు వచ్చి ఫిట్స్ రావడంతో అందులో పడి మృతి చెందాడని తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో డ్రైవర్‌కు గాయాలు

బుచ్చిరెడ్డిపాళెం: బుచ్చిరెడ్డిపాళెం మండలం సాల్మాన్‌పురం శ్మశానం వద్ద బుధవారం అర్థరాత్రి రోడ్డు ప్రమాదం జరిగింది. మంచు తీవ్రతకు దారి కనిపించని వ్యాను డ్రైవర్ రోడ్డు పక్కన ఉన్న తాటి చెట్టును ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో వ్యాను ముందు భాగం ధ్వంసమైంది. డ్రైవర్‌కు గాయాలు అయ్యాయని స్థానికులు తెలిపారు. ప్రమాదానంతరం వ్యాను వదలి డ్రైవర్ వెళ్లిపోయినట్లు వారు తెలిపారు. ఈ ప్రమాదంపై తమకు ఎలాంటి సమాచారం అందలేదని పోలీసులు తెలిపారు. సాల్మాన్‌పురం పరిసరాల్లో ఉన్న రోడ్డు మలుపులు ప్రమాదకరంగా మారాయని స్థానికులు తెలిపారు. సూచిక బోర్డులు లేకపోవడంతో వేగంగా వచ్చే వాహనాలు మలుపులు తిరిగే క్రమంలో ప్రమాదాలు గురౌతున్నాయి.


భూమి పూజ చేస్తున్న ఎండి సెంథిల్‌కుమార్

ప్రహరీ నిర్మాణానికి భూమి పూజ

తడ: తడ మండలం నడిమికుప్పం ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి పేనాసోనిక్ కార్బన్ ఇండియా కో లిమిటెడ్ సంస్థ ముందుకు వచ్చింది. పాఠశాలకు ప్రహరీ లేదు. తరగతి గదులు శిథిలావస్థలకు చేరాయి. పాఠశాల దుస్థితి పేనాసోనిక్ కంపెనీ ఎండి సెంథిల్‌కుమార్ దృష్టికి వచ్చింది. దాంతో స్పందించి తమ కంపెనీ తరుపున పాఠశాలను అభివృద్ధి చేసేందుకు ముందుకు వచ్చారు. గురువారం ఎండి సెంథిల్‌కుమార్ పాఠశాలను సందర్శించి ప్రహరీ, వంట గది నిర్మాణానికి భూమి పూజ చేశారు. పాఠశాల గదులకు కూడా మరమ్మతులు చేయిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో విద్యాకమిటీ చైర్మన్ సంతానం, ఉపాధ్యాయులు సుధాకర్, వీరభద్రయ్య, కంపెనీ సిబ్బంది శ్రీధర్, ప్రాద్, ఐఇఆర్‌జె ఉపాధ్యాయులు గౌరీప్రసాద్, జయకుమార్ పాల్గొన్నారు.

దోమల బెడద

నెల్లూరుసిటీ: నగరంలో దోమల బెడద తీవ్రమైంది. పగలు రాత్రి తేడా లేకుండా నగర ప్రజలపై దండెత్తుతున్నాయి. దోమకాటుతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. దోమల నిర్మూలన చర్యలు తీసుకోవాల్సిన కార్పొరేషన్ యంత్రాంగం చూసీచూడనట్లు వ్యవహరిస్తోంది.

సిఎం పర్యటన ఖరారు

మొదటిపేజీ తరువాయి

భారీ ఏర్పాట్లు

ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబునాయుడు పర్యాటన నేపథ్యంలో అధికారులు భారీ ఏర్పాటుచేస్తున్నారు. రెండ్రోజుల నుంచి ఆర్‌డిఒ హరిత కోడూరుపాడులోనే ఉంచి ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు. గురువారం ఉదయం జెసి ఇంతియాజ్ సిఎం పర్యటన ఏర్పాట్లుకు సంబంధించి అక్కడే అధికారులతో సమీక్ష నిర్వహించారు. సభా వేదిక, జనసమీకరణ, ఇతర ఏర్పాట్లను అధికారులు పర్యవేక్షిస్తున్నారు. నెల్లూరు రూరల్ మండలం, కార్పొరేషన్ పరిధి కావడంతో ఆపార్టీ నేతలు ఉత్సాహంగా ఏర్పాట్లు చేస్తున్నారు. సింహపురి యూనివర్సిటీ వద్ద ఏర్పాట్లను అధికారులు సమీక్షించారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీచేశారు. నేతలు ఎక్కువ కావడంతో పాస్‌ల కోసం ఆపార్టీ నేతలు పెద్ద నేతల చుట్టూ తిరుగుతున్నారు.

ఆపరేషన్ సంకల్ప్

మొదటిపేజీ

ముందు రోజు దృష్టి పెట్టనున్నారు. మరుసటి రోజు సాయంత్ర రాత పరీక్ష నిర్వహించి అప్పటికప్పుడే ఆ ఫలితాలను వెల్లడించనున్నారు. ఈ విధానం గతంలో చిత్తూరులో అమలు చేశారు. అక్కడ సత్ఫలితాలను ఇవ్వడంతో ఇక్కడా అమలు చేస్తున్నట్లు డిఇఒ శామ్యూల్ తెలిపారు.

'డి' గ్రేడ్ విద్యార్థుల పైనా ప్రత్యేక దృష్టి

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులను ఎ,బి,సి,డి నాలుగు విభాగాలుగా విభజించారు. ఎ,బి,సి విద్యార్థులను మిన హాయిస్తే డి గ్రేడ్‌లో 3 వేల మంది విద్యార్థులున్నారు. పదో తరగతి పరీక్షల్లో వారిని పాస్ చేయించాలనే లక్ష్యాన్ని నిర్దేశించారు. లక్ష్యానికి తగ్గట్లు వారికోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. జిల్లాలో గతేడాది పాస్ పర్సెంటిజీ 94 శాతం నమోదైంది. 'సంకల్ప్' పాస్ పర్సంటేజీని పెంచడమే కాకుండా విద్యార్థులలో ప్రతిభను వెలికతీసేందుకు దోహదపడుతుందని జిల్లా విద్యాధి. కారులు భావిస్తున్నారు.


కానుక అందజేస్తున్న మంత్రి సోమిరెడ్డి

సమస్యల పరిష్కారం కోసమే 'జన్మభూమి'

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

సమస్యల పరిష్కారం కోసమే జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని మల్లిఖార్జున పురం పంచాయతీలో జన్మభూమి-మా ఊరు కార్యక్రమం జరిగింది. సర్పంచ్ తాళ్లూరు వెంకటరమణ అధ్యక్షతన, ఎంపిడిఒ కన్నం హేమలత పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు, ముఖ్యంగా నిరుపేదలు తమ సమస్యలను పరిష్కరించుకునేందుకు అధికారులు, కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని తెలిపారు. సమస్యల పరిష్కారం కోసమే జన్మభూమి కార్యక్రమాన్ని సిఎం ప్రవేశపెట్టారన్నారు. రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అర్హులు అందుకుంటున్నారన్నారు. చంద్రన్న బీమా పథకం ద్వారా ఎందరో నిరుపేదలు ఆర్థికంగా సాయం పొందు తున్నారని తెలిపారు. ఈ పథకం దేశంలోని మరే రాష్ట్రంలోనూ అమలు కావడం లేదని, ఈ ఘనత చంద్రబాబుకే దక్కుతుందని చెప్పారు. ముగ్గుల పోటీలు నిర్వహించి, విజేతలకు మంత్రి తన సొంత నిధుల నుంచి బహు మతులను అందజేశారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు బొమ్మి సురేంద్ర, కావల్‌రెడ్డి మహేష్‌రెడ్డి, వీరబోయిన గంగాధర్, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

స్వచ్ఛ సర్వేక్షన్ ర్యాలీ

ఆత్మకూరు మునిసిపాలిటీ పరిధిలో జన్మ భూమి -మాఊరు కార్యక్రమంలో భాగంగా గురువారం ఓడిఎఫ్, ఓడిఎఫ్ ప్లస్‌పై అవగాహన కార్యక్రమం, ర్యాలీ నిర్వహిం చారు. టెలివిజన్ ద్వారా వినిపించారు. స్వచ్ఛ సర్వేక్షన్ ర్యాలీని మునిసిపాలిటీలోని అన్ని వీధుల్లో నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుంచి ప్రధాన రహదారి మీదుగా పం చాయతీ బస్టాండు దాకా ర్యాలీ జరిగింది. అనం తరం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, క్యామెల్ స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ ఆత్మకూరు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

హోరాహోరీగా టెన్నిస్ పోటీలు

కావలి: స్థానివిశ్వోదయ టెక్నికల్ అకాడమి (విటిఎ) ఆధ్వ ర్యంలో నిర్వహిస్తున్న నేషనల్ సిరీస్ అండ్ 16 టెన్నిస్ టోర్నమెంట్ 4వ రోజైన గురువారం బాలికల సింగిల్స్, డబుల్స్, బాలుర సింగిల్స్ క్వార్టర్ ఫైనల్ పోటీలు హోరాహోరీగా జరిగాయి. బాలికల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్స్‌లో తెలంగాణకు చెందిన పావని పాటక్, తెలంగాణకు చెందిన సంజన సిరిమళ్లపై ఆడి 6-4, 6-2 స్కోరు తేడాతో గెలిచారు.

జనరల్ నోటీసు

శ్రీ గూడూరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఎస్.ఒ.పి. నెం : 185/2017

పాలవాకం మునస్వామి ... పిటీషనర్

వర్సెస్

నిల్ ..రెస్పాండెంట్

పై నెంబరు గల దావాలోని వాలపాకం నందగోపాల్ తేది : 25-05-2013 న మరణించారు. పై నందగోపాల్ వారసులుగా తమ్ముడు పాలవాకం గోవిందరెడ్డి కుమారుడు పాలవాకం మునస్వామి పై కీర్తిశేషులు పాలవాకం నందగోపాల్ ఆస్తులకు, వ్యవసాయ పోలంకు

ఐబి,నెం	సర్వేనెం	విస్తీర్ణం	తరగతి
456	34-14	0.21	మాగాణి
	16-3	0.21	మాగాణి
	16-11	0.12	మాగాణి
	20-6	0.07	మాగాణి
	21-13	0.16	మాగాణి
	21-18	0.07	మాగాణి
	22-10	0.07	మాగాణి
	22-12	0.32	మాగాణి
	172-1ఎ	0.08 1/2	మెట్ట
		ఎ.1.30 1/2 సెంట్లు	

సక్సెషన్ సర్టిఫికేట్ కొరకు పిటీషన్ వేసినారు. కావున తనకు సర్టిఫికేట్ ఇచ్చుటకు ఎవరికైనా అభ్యంతరము ఉన్నచో తేది : 25-01-2018 న మీరు స్వయముగా కాని లేదా వకీలు ద్వారా గారి పై కోర్టులో ఉదయం 10.00 గంటలకు హాజరై ఎవరికైనా అక్షేపణలు ఉన్న యెడల తెలుపుకోనవలసినది.లేని యెడల పీటీషన్ మీ పరోక్షమున తీర్మానించబడును.

వి,తులసీ జలంధర్ రెడ్డి బి.ఎ.బి.ఎల్
ఎం.కవిత బి.కాం. ఎల్ఎల్‌బి
అడ్వకేట్స్,సూళ్ళూరుపేట
నెల్లూరు ఎస్‌పిఎస్ఆర్

విద్యార్థులకు అన్నప్రాసన

అనంతసాగరం: మండలంలోని రేవూరు గ్రామంలో గిరిజన విద్యార్థులకు అన్న ప్రాసన చేశారు. ఈ సందర్భంగా తహసీల్దారు చెంచు కృష్ణమ్మ మాట్లాడుతూ విద్యార్థులకు పోషక విలువలు కలిగిన ఆహారం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ఇస్తున్నామని తెలిపారు. రేవూరులో పొదుపు మహిళలకు వడ్డీ లేని రుణాలు వెలుగు అధికారుల ద్వారా అందించారు. అనంతరం ఆరోగ్య సిబ్బంది మెడికల్ క్యాంపు నిర్వహించింది. శంకరనగరం, రేవూరు, కొత్తపల్లి గ్రామాల్లో జన్మభూమి సభలు జరిగాయి.

In the court of thePrincipal District Judge:Nellore
I.A.No.49 / 2017
A.S.No. / 2018

1.Chinni Venkata Suresh Babu and 4 others ... Petitioners / Appellants

Vs

1.Yadlapalli Tripura Sundara Rao and 4 others ... Respondents/ Respondents

Notice

To,
R5.T.K.P.Chowdary S/o Chennaiah, residint at Lakshmipuram, Stonehousepet, Nellore2

పై నెంబరు కేసులో పిటిషనర్లు/అప్పీలెంట్లు పై వారి కోర్టులో అప్పీలు దాఖలు చేయుటలో ఆరు రోజులు ఆలస్యం జరిగింది. ఆలస్యమును మ్నించము పై వారి కోర్టులో పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం తే.22-1-2018దిన వాయిదా ఉన్నది. ఆరోజు ఉదయం 10.30గంటలకు స్వయంగా గాని, వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

జె.స్వరాజ్యలక్ష్మి, బి.ఎ.బి.ఎల్.,
పిటిషనర్స్/అప్పీలెంట్స్ తరపు అడ్వకేటు, నెల్లూరు.

In the court of the Ist Addl. Senior Civil Judge:Nellore
O.S.No.476 / 2016

Thiruveedhi Suseelamma ...Plaintiff

Vs

Akki Venkateswara Reddy ...Defendant

Notice

To,
Akki Venkateswara Reddy S/o Peddi Reddy, residing at Dhanalakshmipuram Village, Nellore Rural Mandal, SPSR Nellore Dist.

పై నెంబరు కేసులో వాది మీమీద పై వారి కోర్టులో ప్రామిసరీ నోటు రాబట్టుకొనుటకు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం తే.22-1-2018దిన వాయిదా ఉన్నది. ఆరోజు ఉదయం 10.30గంటలకు స్వయం గా గాని, వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

జె.స్వరాజ్యలక్ష్మి, బి.ఎ.బి.ఎల్.,
వాది తరపు అడ్వకేటు, నెల్లూరు.

విద్యార్థుల ర్యాలీ

దుత్తలూరు: మండలం నందిపాడు పంచాయతీలో గురువారం ఆత్మగౌరవ దీక్షలో భాగంగా ఎంపిపి మెయిన్ స్కూల్ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. గ్రామంలో మరుగుదొడ్లు నిర్మించుకోవాలని, ఆరు బయటకు వెళ్లడం నేరమని తెలిపారు.

CHANGE NAME

I SHAIK RIYAZ F/O SHAIK RESHMA,RESIDENT OF SAINAGAR, D.NO:8-1-163, SULLURUPETA, SPSR NELLORE (DT) AP-524121, CHANGE THE NAME AND HENCE FORTH TO BE KNOWN AS SHAIK CHARISHMA (NEW)

In the court of the IIIrd Addl.Junior Civil Judge:Nellore
I.A.No.686 / 2017
O.S.No.350 / 2016

Kumari Saraswathi Mataji ...Petitioner / Plaintiff

Vs

1.Devi Venkata Suresh Babu and 7 others .... Respondents/ Defendants

Notice

To,
R8.SriRama Sastry S/o Notknown, Saibabamandiram, Narasimha kondametla Street, Devarapalem Village, Nellore Rural Mandal, SPSR Nellore Dist.

పై నెంబరు కేసులో పిటిషనరు/వాది పై వారి కోర్టులో మీమీద ఐ.ఎ.నెం.686/2017 పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం తే.10-2-2018దిన వాయిదా ఉన్నది. ఆరోజు ఉదయం 10.30గంటలకు స్వయం గా గాని, వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

ఆర్.మురళీమోహన్ ఎం.ఎల్.,
పిటిషనరు/వాది తరపు అడ్వకేటు, నెల్లూరు.

IN THE COURT OF SUBORDINATE JUDGE,PONNERI
H.M.O.P. No. 253 of 2016

Vaduhambai @ Vasuvambigai .Petitioner

V/s

Elumalai ...Respondent

To
Mr.Elumalai
S/o. Krishna Reddy,
Door No : 3-92-A,Krishnaramapuram
Agaram Village,Nagari,
Chitoor District,Andhra Pradesh

NOTICE

The above named petitioner has filed a divorce petition against you before the Hon'ble Sub-ordinate judge Ponneri and the Hon'ble Judge ordered paper Publication for Your appearance on 11-01-2018, On that day you have to appear before the said court at 10.30 a.m. without fail by either yourself or your Counsel. If you fail to appear on that date, you will be set exparte and necessary orders will be obtained against you

R.Suresh Kumar,B.A.B.L
Advocate
P.Palani
Counsels for Petitioner
No: L 133, T.H, Road
Ponneri - 601 204
Cell: 9380002727




వెండి తెర

అర్చన : హలో
లీలామహల్ : ఎం.సిఎ,హలో
ఎస్-2 : స్క్రీన్ 1 : ఎం.సి.ఎ, హలో
స్క్రీన్ 2 : హలో



స్కీన్ 3 : టైగర్ జిందహై
ది సినిమా -స్క్రీన్ 1 టైగర్ జిందహై **స్కీన్2** ఎం.సి.ఎ.
స్కీన్ 3 :హలో



స్క్రీన్ 4 :, ఎం.సి.ఎ,
స్క్రీన్ 5 హలో
నర్తకి, **ఆక్సిజన్**
సిరి- స్క్రీన్ 1,ఒక్కక్షణం
: సిరి స్క్రీన్-2హలో
వినాయక: **స్పైడర్** కొత్తహాలు: అడవిరాముడు **గూడూరు : సంగం-** రాజాది గ్రేట్ **సుందర మహల్-**: పైసా వసూల్, శ్రీనివాసతేజ : వివేకం, **వి.సినిమాస్:** బాహుబలి, ఫాస్ట్అండ్ ఫ్యూరియస్ 8, **కావలి: లత - రాజుగారి గదిమానస: స్పైడర్, స్రవంతి** - జై లవకుశ, వెంకటేశ్వర : రాజాది గ్రేట్ **ఆత్మకూరు: రామకృష్ణ- జవాన్ బావుడు శ్రీనివాస: జవాన్** రాధ, **బుచ్చిరెడ్డిపాళెం: రాజ్ కిషోర్-**



చికెన్ ధరలు

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్

బ్రాయిలర్ కోడి రూ.96
లేయర్ : కోడి రూ. 60
బ్రాయిలర్ చికెన్: రూ.156
స్కిన్‌లెస్ చికెన్: రూ.182
లేయర్ మాంసం 102





రైతుబజారులో కూరగాయల ధరలు (నిన్నటివి)

టమోటాలు	రూ.10.00
వంకాయలు	రూ.20.00
పచ్చిమిర్చి	రూ.20.00
ఉర్లగడ్డలు	రూ.20.00
క్యాబేజీ	రూ.20.00
క్యారెట్	రూ.50.00
బెండకాయలు	రూ.30.00
అల్లం	రూ.40.00
ఎర్రగడ్డలు	రూ.40.00
కాకరకాయలు	రూ.25.00
దొండకాయలు	రూ.20.00
చేమగడ్డలు	రూ.30.00
బీరకాయలు	రూ.40.00
దోసకాయలు	రూ.20.00
మామిడి కాయలు	రూ.120.00
అరటికాయలు	రూ.4.00
పందిరి చిక్కుళ్లు	రూ.35.00
గోరుచిక్కుళ్లు	రూ.25.00
బీట్రూట్	రూ.20.00
క్యాలీఫ్లవర్	రూ.20.00

బంగారం ధరలు

గ్రాము ధర: రూ.2,737
సవర ధర: రూ. 21,896
వెండి గ్రాము ధర:39.72
వెండి కిలో రూ.39,720





నిమ్మ మార్కెట్ ధరలు

గూడూరు: పెద్దవి రూ.2200, చిన్నవి రూ.1000
పొదలకూరు: పెద్దవి: రూ. 1800, సన్నవి రూ.900,

నాణ్యమైన విద్యనందించేందుకు చర్యలు

ప్రజాశక్తి - నెల్లూరు సిటీ

అంగన్‌వాడీ పాఠశాలల్లో చదువుతున్న పిల్లలకు నాణ్యమైన విద్యనందించి వారిని ఉన్నత స్థాయిలో ఉంచాలన్నదే ముఖ్య ఉద్దేశమని పురపాలక శాఖ మంత్రి నారాయణ అన్నారు. గురువారం స్థానిక అనీల్ గార్డెన్స్‌లో అంగన్‌వాడీ టీచర్లు, సిడిపిఒలతో ఏర్పాటు చేసిన ముఖాముఖి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరిని ఒకే చోట ఉంచి ఒక టీచర్‌తో పాఠ్యాంశాలు బోధనా విధానం ఉండేదని, ఆ విధానానికి స్వస్థి చెప్పామన్నారు. ప్రయోగాత్మకంగా అంగన్‌వాడీ సెంటర్లను కలిపి ప్రీ స్కూల్ విధానాన్ని ప్రవేశపెట్టామన్నారు. దీని ద్వారా సత్ఫలితాలు వచ్చాయన్నారు. దీనికి సహకరించిన మున్సిపల్ శాఖ, స్త్రీ, శిశు అభివృద్ధి శాఖ సిబ్బంది పనితీరును అభినందించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ పీడీ ప్రశాంతి, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ చాట్ల నరసింహారావు, కార్పొరేటర్లు మల్లికార్జున యాదవ్, మేకల రజని, జడ్‌పిటిసి విజేత పాల్గొన్నారు.


విద్యార్థులతో మంత్రి నారాయణ, ముంగమూరు

5న వైసిపి యువజన సదస్సు

ప్రజాశక్తి - నెల్లూరు సిటీ

జగన్ చేపట్టిన ప్రజాసంకల్పయాత్ర 20న నెల్లూరు రాక సందర్భంగా నగరంలోని పురమందిరంలో 5న యువజన సదస్సు జరుగుతుందని వైసిపి యువజన రాష్ట్ర జనరల్ సెక్రటరీ బి.మేఘనాథ్ సింగ్ తెలిపారు. గురువారం నగరంలోని వైసిపి రూరల్ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ 5న వైఎంసి గ్రౌండ్ నుంచి పురమందిరం వరకు భారీ ర్యాలీ జరగుత ుందన్నారు. ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని జగన్ ప్రజాసంకల్పయాత్ర చేపట్టారన్నారు. ఈ సదస్సుకు వైసిపి ఎంపీలు, ఎంఎల్‌ఎలు హాజరవుతారని తెలిపారు. కార్యక్రమంలో వైసిపి యువజన విభాగం నాయకులు చక్రవర్ధన్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, గాధం సతీష్ కుమార్ పాల్గొన్నారు.

హాస్టళ్ల సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి - నెల్లూరు సిటీ

జిల్లాలోని బిసి హాస్టల్‌ల్లోని విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పిడిఎస్‌యు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం డిఎస్‌డిఒకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హాస్టళ్లలో మెనూ ప్రకారం భోజనం పెట్టడం లేదని, కాస్మోటిక్ ఛార్జీలు ఇవ్వడం లేదన్నారు. బిసి హాస్టళ్లను సందర్శించి సమస్యలను పరిష్కరించాలని ఆమెను కోరారు. కార్య క్రమంలో పిడిఎస్‌యు ఎం.సునీల్, పి.శివ, శంకర్, పి.చరణ్, శ్రీకుమార్, ఎం.ప్రవీణ, రమేష్ పాల్గొన్నారు.

ఆత్మగౌరవ ర్యాలీ

కావలి : బహిరంగ మల,మూత్ర విసర్జన చేయవద్దంటూ, ప్రభుత్వ గిరిజన, గురుకుల బాలుర పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపల్ రవి కాంత్, వసతి గృహ సంక్షేమాధికారి మహేష్ సింగ్, సిబ్బంది రవి, దానమయ్య పాల్గొన్నారు .

ముసునూరు గిరిజన, బాలికల, గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థులు ఆత్మగౌరవ ర్యాలీని నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపల్ పార్వతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం

కావలి : స్థానిక ఇండియన్ రెడ్‌క్రాస్ సోసైటీ రక్తనిధి భవనంలో గురువారం రీచ్ టు అండ్ రీచ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ నిర్వాహకులు మాట్లాడుతూ తమ తొలి సేవా కార్యక్రమంగా కావలి రెడ్‌క్రాస్‌లో రక్తదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం సంస్థ అధ్యక్షులు వి.పరమేశ్వర్ మాట్లాడారు. రెడ్‌క్రాస్ జిల్లా ఉపాధ్యక్షులు గంధం ప్రసన్నాంజనేయులు, డాక్టర్ టి.కృష్ణారావు, సభ్యులు నచికేత్ యశ్వంత్, ప్రీతమ్, నందలు పాల్గొన్నారు.

సిపిఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

- డప్పు కళాకారుల సంఘం

ప్రజాశక్తి - నెల్లూరు సిటీ

విడవలూరులో 6,7 తేదీల్లో జరిగే సిపిఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా డప్పు కళాకారుల సంఘం జిల్లా కార్యదర్శి డప్పు శీనయ్య కోరారు. గురువారం కావలి మున్సిపాలిటి పరిధిలోని 9, 10 వార్డుల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మహాసభలకు వచ్చే డప్పు కళాకారులు 6న ఉదయం రాజుపాళెంకు వచ్చి, కళాకారులందరూ కలసి వెళ్లాలన్నారు. కార్యక్రమంలో ఆ సంఘ జిల్లా అధ్యక్షుడు మందా మహేష్, సభ్యులు మందా శీనయ్య పాల్గొన్నారు


డప్పు వాయిస్తున్న కళాకారులు

అభివృద్ధి పనులు ముమ్మరం

ప్రజాశక్తి - కావలి

నవ్యాంధ్ర రాజధాని నిర్మాణ సలహా కమిటీ సభ్యులు బీద మస్తాన్‌రావు అండతో కావలి పట్టణంలో అభివృద్ధి పనులు ముమ్మరం చేస్తున్నామని కావలి మున్సిపల్ ఛైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్య పేర్కొన్నారు. గురువారం పట్టణంలో నిర్వహించిన 8, 11, 12 వార్డులలో జరిగిన జన్మభూమి - మా ఊరు సభలలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మున్సిపాలిటి గ్రేడ్-1 మున్సిపాలిటీగా రూపొం దేందుకు అన్ని విధాలా కృషిచేశామన్నారు. ఈ సంవత్సరానికి రూ.130కోట్లతో అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఆమె రేషన్‌కార్డులు, చంద్రన్న కానుకలు, చంద్రన్న బీమా చెక్కులు, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో వార్డు కౌన్సిలర్ షాకీరా బేగం, మున్సిపల్ ఆర్ఐ కె.శేఖర్, టిడిపి మహిళా నాయకులు పర్వీన్‌జాని, టిడిపి పట్టణ అధ్యక్షులు అమరావేదగిరి సుబ్బరాయుడు గుప్తా, కార్యదర్శి జ్యోతి బాబురావు, కోశాధికారి రవ్వా వెంకట సుబ్బారావు, ఎస్‌సిసెల్ అధ్యక్ష కార్యదర్శులు దావులూరి దేవకుమార్, వల్లేరి వెంకట కిరణ్ కుమార్, ఖమర్ బాబు, మేడికొండ సుకుమార్, మేడికొండ భారతి, ఆత్మకూరి నాగ రాజు, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ ఎస్.రాజశేఖర్, , అక్కిలిగుంట సూర్య ప్రకాశ్‌రావు, మున్సిపల్ మేనేజర్ సత్యనారాయణ, సిబ్బంది, టిడిపి నాయకులు బొమ్మ శ్రీనివాసులు, పోతుగంటి శ్రీకాంత్, ద్రోణాదుల వెంకట్రావు పాల్గొన్నారు.


ఛైర్‌పర్సన్‌కు అర్జీ ఇస్తున్న ప్రజలు

ప్రజా సంక్షేమమే లక్ష్యం

ప్రజాశక్తి - కొండాపురం

ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని టిడిపి మండల కన్వీనర్ బొట్లగుంట హరిబాబు అన్నారు. గురువారం మండలంలోని గొట్టిగుండాలపాళెం గ్రామాల్లో జరిగిన మాఊరు - జన్మభూమి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ జన్మభూమి కార్యక్రమంలో సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. సభ ప్రారంభానికి ముందు జన్మభూమి ప్రతిజ్ఞ అధికారులు చేయించారు. గొట్టిగుండాల ఎంపిటిసి సేలం మల్లికార్జునరెడ్డి, తహశీల్దారు డ.ప్రమీల ఎన్‌బిసిసి డైరక్టర్ యావర కృష్ణయ్య, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి పదర్ల తిమోతి, కోయి కొండలరావులు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో జన్మభూమి - మా ఊరు

కావలిరూరల్ : మండల పరిధిలోని చెంచుగానిపాలెం, చౌదరిపాలెంలో జన్మభూమి - మాఊరు కార్యక్రమం జరిగింది. చెంచుగానిపాలెంలో సర్పంచ్ నాసిన రమాదేవి ఆధ్వర్యంలో, చౌదరిపాలెంలో చెట్టుపల్లి లత ఆధ్వర్యంలో జరిగాయి.

ఈ కార్యక్రమాల్లో ఎంపిడిఒ జ్యోతి, ఎంఆర్ఒ కృష్ణారావు, టిడిపి నాయకులు నాసిన జాలరావు, తుమ్మలపెంట వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు, వ్యవసాయ అధికారి సురేష్‌బాబు, ఉపాధిహామీ ఎఒ శ్యామల పాల్గొన్నారు.

జన్మభూమి సభలు ఊకదంపుడు ఉపన్యాసాలు

- ఎంఎల్ఎ కాకాణి గోవర్ధన్ రెడ్డి విమర్శ

నెల్లూరు సిటీ ప్రతినిధి : ఊకదంపుడు ఉపన్యాసాలకే జన్మభూమి సభలు పరిమితమవుతున్నాయని సర్వేపల్లి ఎంఎల్ఎ, వైసీపీ జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి విమర్శించారు. వైసిపి జిల్లా కార్యాలయంలో గురువారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాకాణి మాట్లాడుతూ జన్మభూమి సభలు నిర్వహించి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజలను మరోసారి మోసం చేస్తున్నారని అన్నారు. పింఛన్లు ప్రభుత్వంలోకి రాకముందు ఎన్ని ఉన్నాయో, అధికారంలోకి వచ్చిన తరువాత ఎన్ని అదనంగా పెంచారో తెలపాలని డిమాండ్ చేశారు. మండలానికి 1500 పింఛన్ల అవసరముందని, ఇప్పటికీ కనీసం 150 కూడా కేటాయించాలేదని అన్నారు. అధికారులు నిర్వహిస్తున్న చెంబుకు శవయాత్ర నుద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర చిహ్నంలో ఉన్న కలశం (చెంబు) ను ఏమి చేస్తారని ప్రశ్నించారు. మరుగుదొడ్ల మాటున జరిగిన దోపిడీని చూసి చెంబు ఆత్మహత్య చేసుకుందంటూ ఎద్దేవా చేశారు. వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహనరెడ్డిపై తాను చేసిన విమర్శలకు కట్టుబడి ఉన్నానని స్పష్టం చేశారు.

పేదల సంక్షేమమే ధ్యేయం

ప్రజాశక్తి - నెల్లూరు సిటీ

పేదల సంక్షేమమే టిడిపి ధ్యేయమని టిడిపి నగర ఇన్‌ఛార్జ్ ముంగమూరు శ్రీధరకృష్ణారెడ్డి అన్నారు. గురువారం నగరంలోని 11వ డివిజన్ ఎన్‌టిఆర్ నగర్‌లో జన్మభూమి కార్యక్రమం జరిగింది. ఆయన మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం సిఎం చంద్రబాబు, జిల్లా మంత్రులు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మాదాల ధనమ్మ, రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి కె.బాలకృష్ణ చౌదరి, డివిజన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, వి.రమణయ్య, కె.వేణుగోపాల్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ముంగమూరు

మేఘన అందరికీ ఆదర్శం

ప్రజాశక్తి - నెల్లూరు సిటీ

చిన్న వయస్సులోనే హిందీలో పట్టబద్రురాలైన కావలి మేఘన అందరికీ ఆదర్శమని ఆం ాఐఒ బాబు జాకబ్ అన్నారు. గురు వారం ప్రెస్ క్లబ్‌లో జరిగిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ జాతీయ భాషను అధ్యయనం చేయడమే గొప్ప విషయమన్నారు. భవిష్యత్‌లో ఆమెకు మరిన్ని సాధించాలని ఆకాంక్షించారు. ఎపిడబ్ల్యుజె రాష్ట్ర కార్యదర్శి ఎ.జయప్రకాష్ మాట్లాడుతూ నేటి యువత తమ మేధస్సుతో అపారమైన ప్రతిభను కనబరుస్తారన్నారు. మేఘన 9వ తరగతికే హిందీ భాషలో పట్టబద్రురాలవడం గొప్ప విషయన్నారు. అనంతరం మేఘనకు శాలువా, మెమెంటో, నగదు ఇచ్చి సన్మానించారు. కార్యక్రమంలో మేఘనకు హిందీ విద్య నేర్పిన ఉపాధ్యాయుని వాణి, జర్నలిస్ట్ నాయకులు రాజన్, వెంకటేశ్వర్లు, డాన్‌బాస్కో పాఠశాల కరస్పాండెంట్ జాఘవా పాల్గొన్నారు.

ప్రపంచ బ్రెయిలీ దినోత్సవం

ప్రజాశక్తి - నెల్లూరు సిటీ

రోటరీ క్లబ్ సౌత్, పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వ ర్యంలో గురు వారం నగరంలోని హం నాథపురం ఎస్ విఎస్ పాఠ శాలలో ప్రపం చ బ్రెయిలీ దినో త్సవం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. ముందుగా లూయి బ్రెయిలీ చిత్ర పటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ముఖ్య అతిథిగా వచ్చిన విశ్రాంత ఎఎస్‌పి నాగేశ్వరరావు బ్రెయిలీ గురించి, లిపి గురించి విద్యార్థులకు తెలిపారు. కార్యక్రమంలో స్వచ్ఛంద సేవాసంస్థల అధ్యక్షుడు ఇవిఎస్ నాయుడు, అడ్వకేట్ నన్నే సాహెబ్, ఎస్‌వి రమేష్‌బాబు, స్కూల్ కరస్పాండెంట్ పివి రెడ్డి, టి.వెంకటేశ్వర్లు, మురళీ మోహన రాజు పాల్గొన్నారు.

రైల్వే లైనుకు నిధులు మంజూరు చేయరూ..

ప్రజాశక్తి - కావలి

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో శ్రీ కాళహస్తి నుండి నడికుడి రైల్వే మార్గానికి భారీగా నిధులు మంజూరు చేయాలని లోక్‌సత్తా రాష్ట్ర ఉద్యమ సంస్థ రాష్ట్ర సమన్వయ కమిటి సభ్యులు ఎం.మాలకొండారెడ్డి గురువారం ఒక ప్రకటనలో కోరారు. విజయవాడనుండి గూడూరు మీదుగా బెంగుళూరుకు కొత్తగా ఇంటర్‌సిటీ రైలును మంజూరు చేయాలని కోరారు. విశాఖ రైల్వేజోన్‌ను ఈ సమావేశాల్లోనే ప్రకటించాలన్నారు. కావలిలో అన్ని సూపం ాఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌లను నిలపాలని కోరారు. బిట్రగుంట లోకోషెడ్‌ను అభివృద్ధి చేయా లన్నారు. పార్లమెంటు సభ్యులు, రాష్ట్ర ముఖ్యమంత్రి, కేంద్ర రైల్వేమంత్రి సురేష్ ప్రభుతో చర్చించి మంజూరు చేయించే దానికి కృషి చేయాలని కోరారు.

ప్రజాశక్తి
www.prajasakti.com
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
శుక్రవారం 5 జనవరి 2018

అడ్మిషన్లు షురూ..!



- ఉపాధ్యాయులకు అడ్మిషన్ల పని
- ప్యాకేజీ పేరుతో ఎర
- టార్గెట్ పేరుతో ఒత్తిడి
- ఉపాధ్యాయేతర సిబ్బందికీ తప్పని పాట్లు

ప్రజాశక్తి- నెల్లూరు సిటీ ప్రతినిధి

ఉపాధ్యా ఉద్యోగం కావాలన్నా, ప్రస్తుతం చేస్తున్న ఉద్యోగంలో కొనసాగాలన్నా ఉపాధ్యాయులకు అడ్మిషన్ల టార్గెట్ తప్పదని విద్యా సంస్థలు హెచ్చరిస్తున్నాయి. ప్రతి నెలా రెండు అడ్మిషన్లు, సమ్మర్‌లో కనీసం ఐదు నుంచి పది మంది విద్యార్థులను చేర్పించండి అంటూ షరతులు విధిస్తున్నాయి. గతంలో అధ్యాపకులకే పరిమితమైన ఈ విధానం ప్రస్తుతం బోధనేతర సిబ్బందికి తప్పడంలేదు. స్వీపర్ అయినా సరే ఉద్యోగం కావాలంటే టార్గెట్ పూర్తి చేయాల్సి ఒదేనంటున్నారు. ఆయా ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు.

విద్యా సంవత్సరం మరో మూడు నెలల్లో ముగుస్తున్న నేపథ్యంలో ఉపాధ్యాయులకు అడ్మిషన్ల టార్గెట్ మొదలైంది. హైస్కూళ్ల ప్రధా నోపాధ్యాయులకు ప్యాకేజీల ఎర విసురుతున్నట్లు సమాచారం. ఓ వైపు బోధన, మరో వైపు టార్గెట్లను పూర్తి చేసే పనిలో లెక్చరర్లు ఒత్తిడికిలోనై శారీరకంగా, మానసికంగా ఇబ్బంది పడుతున్నారు. జిల్లాలో 176 జూనియర్ కళాశాలలున్నాయి. వాటిలో ప్రభుత్వ సంక్షేమ ఎయిడెడ్ జూనియర్ కళాశాలలు మినహాయిస్తే ప్రయివేట్ కళాశాలలు 140 ఉన్నాయి. వాటిలో ఒక్కో కళాశాలలోఅధ్యాపకులు, ఇతర సిబ్బంది కలిపి 32 మంది విధులు నిర్వహిస్తున్నట్లు అంచనగా చెప్పొచ్చు.ఈ లెక్కన మొత్తం కళాశాలల్లో 4,480 మంది పనిచేస్తున్నట్లు సమాచారం.

అడ్మిషన్లు చేయిస్తేనే అధ్యాపకులు

జిల్లాలో ప్రయివేట్ కార్పొరేట్ కళాశాలల్లో అధ్యాపకులు వచ్చే విద్యా సంవత్సరంలో తమ ఉద్యోగాన్ని పదిలం చేసుకోవాలంటే యాజమాన్యం చెప్పినంత మంది విద్యార్థులను చేర్పించాల్సిందేనని తేల్చి చెప్తున్నాయి. అరకొర అడ్మిషన్లు చేస్తే పలు రకాల సాకులు చూపించి కోత విధించడం పరిపాటిగా మారింది. ప్రస్తుతం ప్రతి నెలా రెండు అడ్మిషన్లను తప్పనిసరి చేశాయి. బొత్తిగా చేయకుంటే ఇక ఉద్వాసన తప్పదనే హెచ్చరికలు విన్పిస్తున్నాయి. ఈ వింత పోకడ కార్పొరేట్ కళాశాలల నుంచి చిన్నా చితకా కళాశాలలకూ పాకింది.

స్వీపర్లకూ టార్గెట్

కార్పొరేట్ విద్యా సంస్థల్లో పనిచేసే అధ్యాపకులే కాకుండా అక్కడ వివిధ హోదాల్లో పనిచేసే సిబ్బంది అంతా అడ్మిషన్లకు ఈ టార్గెట్లు తప్పడంలేదు. ఆకడమిక్, అడ్మినిస్ట్రేషన్ సిబ్బందే కాకుండా క్యాంటీన్‌లో వంటమాస్టరు మొదలుకొని, బస్సు డ్రైవర్లు, క్లీనర్‌తో పాటు చివరకు స్వీపర్‌గా పనిచేవ వాళ్లు సైతం అడ్మిషన్లు చేయాల్సిందే. జిల్లాలో గూడూరు, నాయుడుపేట, బుచ్చి ప్రాంతాలలోని కళాశాలల్లో ఈ పోటీ అధికంగా కన్పిస్తోంది.

ప్రతి నెలా రివ్యూ మీటింగ్

నవంబరు నెల నుంచి వివిధ కళాశాలలు ప్రతి నెలా రివ్యూ మీటింగ్‌లు నిర్వహిస్తున్నాయి. ఉద్యోగాలు నిలబెట్టుకోవాలంటే ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని హెచ్చరిస్తున్నాయి. పిఆర్వోల పేరుతో సిబ్బందిని నియమించుకుని పదో తరగతి చదువుతున్న విద్యార్థుల చిరునామాలు, ఫోన్ నెంబర్లను సేకరణ మొదలైంది. ఆ తరువాత వాళ్ల ఇళ్లకు వెళ్లి తమ కళాశాలల్లో చేర్పించాలంటూ తల్లదండ్రులపై ఒత్తిడి తెస్తున్నారు. ఇపుడే అడ్మిషన్ చేయించుకుంటే ఫీజులో రాయితీ ఇస్తామని ఎర వేస్తున్నారు. ముందుగా రూ.2 నుంచి రూ.5 వేలు అడ్వాన్సులు చెల్లించి సీటు రిజర్వ్ చేయించుకోవాలని ఒత్తిడి తెస్తున్నారు.

వెట్టి చాకిరీ

రోజుకు 8 గంటలు పని వేళలు, ఆదివారం, పండుగలు,సెలవు రోజుల్లో కూడా కార్పొరేట్ విద్యా సంస్థల్లో ఈ నిబంధనలు అమలు కావడం లేదని పలువురు చెపుతున్నారు. రోజుకు 15 గంటల పాటు పనిచేయాల్సివస్తోంది. సెలవు రోజుల్లోనూ రావల్సిందేనని తేల్చిచెప్తున్నాయి.సాధారణంగా ఇచ్చే నెలవారీ జీతం తప్ప అదనంగా వేతనాలు ఉండవు. పైగా కొందరికి పిఎఫ్ నిధులకూడా చెల్లించడంలేదనే ఆరోపణలున్నాయి.

పెరుగుతున్న ఒత్తిడి

కార్పొరేట్ విద్యా సంస్థలో వివిధ హోదాల్లో పనిచేస్తున్న సిబ్బందిపై అడ్మిషన్ల ఒత్తిడి రోజు రోజుకీ పెరుగుతోంది. కార్పొరేట్ కళాశాలల్లోనే కాకుండా చిన్న చిన్న కళాశాలల యాజమాన్యాలు సైతం తమ మనుగడను కొనసాగించడానికి కార్పొరేట్ పద్ధతులు అవలంభిస్తున్నాయి. విద్యార్థులను ఉన్నతంతంగా తీర్చిదిద్దాల్సిన అధ్యాపకులకు, సిబ్బందికి కష్టాలు తప్పడంలేదు. ఇప్పటికైనా విద్యాశాఖాధికారి కారులు, కార్మిక

పక్షుల పండుగపై కవిత

భూతల స్వర్గానికి దివినుండి దిగివచ్చిన దేవతా పక్షులు
రెండు వందల యాభై విస్తీర్ణానికి ఇవి కొండంత సాక్షులు
ప్రకృతి అందాలలో పక్షులను చూసి పులకరించిపోయే సందర్శకులు
అక్కడి రైతులు పంటల పొలాలకు సత్తువ కలిగిన సాగునీటిఅందిచేవి ఈపక్షులు
సంక్రాంతి సంబరాలకు చేతికి అందివచ్చే పంటలదిగుబడులు
పక్షుల జాతుల సంరక్షణ కొరకు ప్రభుత్వాలు చేపడుతున్నాయి ఎన్నో పథకాలు
మొదటిగా వచ్చి సూచి వెళ్లే పక్షి పైలెట్
రాకెట్‌లా వెళ్లి తమ పరివారాన్ని తీసుకొని రావడం హైలెట్
ఆహార విడిది కేంద్రాలుగా నేలపట్టు పక్షుల ఫేవరెట్
సందర్శకులను కనువిందు చేసే విదేశీ పక్షుల విజిట్
ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం నిధులను వెచ్చించడం సూపర్‌హిట్
నత్తగుల్ల కొంగల గంగం స్టార్స్
యర్రగాళ్ల కొంగ ఏరోఫిక్స్
ఫెలికాన్ ప్లే జంగోలి, ఫ్యాషన్‌షోస్
షామక్ పక్షుల షేడ్ డ్యాన్సెస్
సింహపురి ఘనతను చాటుతున్న ఈ ఫ్లెమింగ్ ఫెస్టివల్
ఫెలికాన్‌లు ముక్కుతో కత్తిరించిన చేపలను మెడతిత్తిలో వేసుకొనే సీక్రెట్
వాటిని జ్యూస్‌లా తయారు చేసి పిల్లపక్షులకు ఆహారం గా అందించడం సూర్ డూపర్ హిట్
జీవవైవిద్యాన్ని నాశన ం చేసే కాలుష్యాలను నిర్మూలిద్దాం,
మన నేలపట్టు పక్షుల కేంద్రాన్ని సంరక్షించుకొందాం
నెల్లూరు ఖ్యాతిని దశ,దిశలకు పరిమళింప చేద్దాం



రచన
సోమాపద్మారత్నం
తెలుగు పండిట్, సుబ్బారెడ్డిపాలెం

ఎవర్‌గ్రీన్ టీ





ఆసక్తిచూపుతున్న జనం -పెరిగిన దుకాణాలు

ప్రజాశక్తి -గూడూరు రూరల్

నిద్రలేవగానే టీ కోసం వెతుకులాడే ప్రతి ఒక్కరికీ మార్కెట్లోకి వస్తున్న కొత్తరకం తేయాకులు ఛాయిస్ యువర్స్ అంటున్నాయి. కొద్ది రోజుల కిందట వరకూ టి అంటే పాలు, డికాషన్ మిశ్రమంగానే గుర్తింపు ఉంది. ప్రస్తుతం ఆ పరిస్థితులు లేవు. లెమన్, గ్రీన్, అల్లం, మిరియాలు, మసాల టీ అంటూ రకరకాల తేనీరు అందుబాటులోకి వచ్చింది. కొవ్వు పదార్థాలు కలిగిన పాలు డికాషన్ మిశ్రమానికి బదులు సీజనల్‌కు అనుగుణంగా తీపి, ఉప్పు, పులుపు, అల్లం, మిరియాల మిశ్రమం తదితర రుచులతో టీ తయారు చేస్తున్నారు. ఎక్కువ లెమన్, గ్రీన్ టీ పట్ల ఆసక్తి చూపుతున్నారు.

ఆరోగ్యం, రుచి సత్వర శక్తి కోసం సాధారణ టీని మరిచి లెమన్, గ్రీన్ టీలకు ప్రజలు అలవాటు పడుతున్నారు. పెద్ద నగరాలకు మాత్రమే పరిమితమైన మిక్స్‌డ్ టి కల్చర్ ప్రస్తుతం పట్టణాలకు పాకింది. ఛాయ్ ప్రియులు



ఉపయోగాలు

తేనెలో వేడి నీటిని తీసుకోవడం ద్వారా శరీరంలో కొవ్వు శాతం తగ్గుతుంది. సబ్జాగింజలు వల్ల దంతాలకు మెరుపునివ్వడంతోపాటు రక్తప్రసరణ బాగుంటుంది. జీర్ణశక్తి బాగుంటుంది.

ఆరోగ్య ప్రయోజనాలు

క్యాన్సర్ రాకుండా ఉంటుంది. శరీరంలో కొలెస్ట్రాల్ నియంత్రణలో ఉంటుంది. శ్వాస సమస్యను తగ్గిస్తుంది. గుండె జబ్బులు దూరంగా ఉంటాయి.

ఆసక్తి మేరకు ఎక్కడెక్కడ లెమన్, గ్రీన్ టీ విక్రయ కేంద్రాలు వెలుస్తున్నాయి. దీంతో కొంత మంది ఛాయ్ ప్రియులు ఉదయం నుంచి సాయంత్రం వరకూ రెండు నుంచి మూడు సార్లు టీ రుచులను ఆస్వాదిస్తున్నారు. గూడూరు పట్టణంలోని రైల్వేస్టేషన్ సమీపంలో ఏర్పాటు ఉన్నాయి. మారుతున్న జీవనశైలితో చిన్నా,పెద్ద తేడా లేకుండా అనారోగ్యాల భారినపడుతున్నారు. ప్రస్తుతం మధుమేహం, బిపి,ఎసిడిటి, దంత సంబంధిత వ్యాధులు సాధారణమయ్యాయి. పాలు, డికాషన్ మిశ్రమంతో తయారు చేసే టీలో కొవ్వు, చక్కర అధికంగా ఉంటుందని వైద్యులు సూచిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో వాటి నుంచి ఉపశమనం పొందేందుకు కొందరు, అనారోగ్య సమస్యలతో కొందరు, ముందస్తు ఆరోగ్య రక్షణతో కొందరు ఇప్పటి నుంచే లెమన్, గ్రీన్ టీ తాగుతున్నారు. ఈ తరహా టీ సేవించడం వల్ల టీ తాగిన అనుభూతితోపాటు సత్వర ఉపశమనం లభిస్తుందని వారంటున్నారు.

లెమన్, గ్రీన్ టీ తయారీ ఇలా...

మరగించిన తేయాకుతో ముందుగా డి కాషన్ తయారు చేయాలి. దాన్ని గ్లాసులో పోసి తేనె,నిమ్మరసం మిశ్రమాన్ని కలుపుతారు. అనంతరం వేడి నీటిని గ్లాసులో పోసి వాటిపై సజ్జగింజలు ఉంచుతారు. గరంగరం లెమన్ టీ గ్రీన్ టీలో నిమ్మరసం కలపకుండా తేనె డికాషన్ మిశ్రమంతో తయారు చేస్తే గ్రీన్ టీ తయారవుతుంది.వీటికి తీపి, పులుపు రుచుల కోసం తేనె, నిమ్మరసం మిశ్రమాన్ని తగిన మోతాదులో పెంచుకోవచ్చు.

ఆకట్టుకుంటున్న వైజ్ఞానిక ప్రదర్శనలు



రాష్ట్రస్థాయి బాలల వైజ్ఞానిక ప్రదర్శనలు అబ్బుర పర్చుతున్నాయి. ఇటీవల జరిగిన పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొని రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులు, ఉపాధ్యాయులు తరలివచ్చారు. వైజ్ఞానిక, పర్యావరణ, గణిత పర్యా వరణ 184 నమూనాలను ప్రదర్శిస్తున్నారు. జిల్లా కేంద్రమైన నెల్లూరు నగరంలోని సెయింట్ జాన్స్ స్కూలులో జరుగుతున్న ఈ సైన్స్ ఎగ్జిబిషన్‌ను తిలకించేందుకు జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు, ఉపాధ్యా యులు, ఉపాధ్యా విద్య (డిఇడి, బిఇడి) విద్యార్థులు తరలి వస్తున్నారు. దాంతో పండుగ వాతావరణం నెలకొంది.

తిలకించేందుకు పోటెత్తిన విద్యార్థులు

ప్రజాశక్తి- నెల్లూరు సిటీ ప్రతినిధి

నగరంలోని సెయింట్ జాన్స్ స్కూలులో బుధవారం నుంచి జరుగుతున్న రాష్ట్ర స్థాయి బాలల వైజ్ఞానిక ప్రదర్శనలు ఆకట్టుకుంటున్నాయి.వైజ్ఞానిక, పర్యావరణ, గణిత పర్యావరణ ప్రదర్శనలు జరుగుతున్నాయి. వ్యవసాయ, ఆరోగ్య, వనరుల నిర్వహణ, ట్రాన్స్‌పోర్టు అండ్ కమ్యూనికేషన్, డిజిటల్ అండ్ టెక్నాలజీ, మ్యాథమెటికల్ మోడలింగ్ వంటి ఐదు విభాగాలుగా ఈ ప్రదర్శనలు జరుగుతున్నాయి. మూడు రోజుల పాటు జరిగే ఈ రాష్ట్రస్థాయి ప్రదర్శనలు నేటితో ముగియనున్నాయి. సమయం తక్కువగా ఉండటంతో వివిధ జిల్లాల నుంచి ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్రదర్శనలు తిలకించేందుకు పోటెత్తడంతో ప్రదర్శనల ప్రాంగణం పండుగ వాతావరణ నెలకొంది.

పోటెత్తుతున్న విద్యార్థులు

జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లోని విద్యార్థులు ఆయా ప్రదర్శనలను తిలకించేందుకు తరలివస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 3 లక్షల మంది విద్యార్థులు ఉన్నట్లు అంచనా. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకూ ప్రదర్శనలు జరుగుతున్నాయి. మొదటి రోజు ప్రారంభసభ, నేడు జరిగే ముగింపు సభ మూడు రోజులు జరుగుతున్నప్పటికీ (మూడురోజుల్లో ఒకరోజు మినహాయిస్తే) కేవలం రెండు రోజులకే అవకాశం ఉంది. దాంతో గురువారం పెద్ద ఎత్తున విద్యార్థులు తరలివచ్చారు. దాంతో సెయింట్ జాన్స్ స్కూల్ ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొంది. ఎన్‌సిసి విద్యార్థులు 40 మంది తమ సేవలందిస్తున్నారు.





ప్రదర్శనను చూపిస్తున్న విద్యార్థులు

184 ప్రదర్శనలు

జిల్లా స్థాయిలో పోటీల్లో పాల్గొని ఎంపికైన 184 నమూనాలను ప్రదర్శి స్తున్నారు. ఐదు కేటగిరీల నుంచి వ్యక్తిగత ప్రాజెక్టు, గ్రూపు ప్రాజెక్టులు 125, ఉపాధ్యా యుల కేటగిరీలలో 59 ప్రదర్శ నలు ఉన్నాయి. తమ నమూనాలను ప్రద ర్శించేందుకు 426 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు జిల్లాకు తరలివచ్చారు. అదే స్కూలు ప్రాంగణంలో మహిళలకు, బాలికలకు, సమీపంలో బాలురకు, పురుషులకు ప్రత్యేక వసతి ఏర్పాట్లు చేశారు.



ప్రదర్శనలను తిలికించేందుకు క్యూలో నిలబడ్డ విద్యార్థులు



విద్యార్థులను ఆకట్టుకుంటున్న మెజిషియన్

7 నుంచి హైదరాబాద్‌లో సదరన్ పోటీలు

ఈ పోటీలల్లో 50 ప్రదర్శనలకు సదరన్ పోటీలకు ఎంపిక చేయనున్నారు. హైదరాబాద్‌లో 7వ తేదీ నుంచి 12 వరకూ అక్కడ పోటీలు జరుగనున్నాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్నాటక, కేరళ, పాండిచ్చేరి, తమిళనాడు రాష్ట్రాల నుంచి విద్యార్థులు ఉపాధ్యాయులు తరలివెళ్లనున్నారు. అక్కడ సెలెక్ట్ అయితే జాతీయ స్థాయిలో, జాతీయ స్థాయిలో ఎంపికైతే ఐఐటి కళాశాలల్లో ఆయా ప్రాజెక్టులను ప్రదర్శించనున్నారు.



ప్లాస్టిక్ వినియోగం వల్ల ఎదురయ్యే అనర్థాలను వివరించడంతో పాటు ప్రత్యామ్నాయ పద్ధతులను వివరిస్తున్న విద్యార్థి బిఎన్‌జిజి అన్నపూర్ణాదేవి.



మూత్ర విసర్జన అనంతరం ఎటువంటి బటన్ అపరేటింగ్ లేకుండా టాయిలెట్ క్లీన్ చేసే విదానాన్ని వివరిస్తున్న టి. జయకృష్ణ



పొలం దున్నేందుకు, నాట్లు వేసేందుకు ప్రత్యామ్నాయ యంత్రాన్ని ఆవిష్కరిస్తున్న చైతన్యకుమార్



ఉచిత రక్తపరీక్షలు నిర్వహిస్తున్న రామచంద్రారెడ్డి ప్రజావైద్యశాల ల్యాబ్‌టెక్నిషియన్





వైజ్ఞాని ప్రదర్శనలో విద్యార్థుల కోసం ప్రజాశక్తి బుక్‌హౌస్ ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శన



థర్మోడైనమిక్స్ టు జనరేట్ ఎలక్ట్రిసిటీ ద్వారాగృహ విద్యుత్ తయారవుతుందని వివరిస్తు జె.పాల్ దేవకుమార్



ప్రదర్శనకు ఉంచిన ప్రాజెక్టు



ప్రాజెక్టును పరిశీలిస్తున్న అధికారి

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు : ఎంఎల్ఎ పాశం

సూళ్లూరుపేట: అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని జెడ్‌పి ఫ్లోర్ లీడర్ వేనాటి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. సూళ్లూరుపేట మండలం కోటపోలూరు, మంగళం పాడు, మంగానెల్లూరు, పట్టణంలోని ఐదు, ఆరు, ఏడు వార్డుల్లో గురువారం జన్మభూమి జరిగింది. కోటపోలూరులో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పేదల సంక్షేమానికి తెలుగుదేశం ప్రభుత్వం అనేక పథకాలు ప్రకటించిందన్నారు. గర్భిణులకు సీమంతాలు చేశారు. ఒక్కొక్కరికి రూ.500 అందజేశారు. కార్యక్రమంలో చెంగాళమ్మ ఆలయ ట్రస్ట్ మాజీ ఛైర్మన్ ఇసనాక హర్షవర్ధన్‌రెడ్డి, సర్పంచ్ నెల్లకంటి కవిత, బద్దెపూడి మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నాయుడుపేటలో..

నాయుడుపేట/నాయుడుపేటరూరల్: రోడ్డు విస్తరణ పనుల్లో ఇళ్లు కోల్పోయిన వారికి అపార్ట్‌మెంటు గృహాలు నిర్మించి ఇస్తామని ఎంఎల్‌సి వాకాటి నారాయణరెడ్డి చెప్పారు. స్థానిక అగ్రహార పేటలో జరిగిన జన్మభూమిలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్డులు, పింఛన్లు లేని వారు దరఖాస్తు చేసుకుంటే వారికి సత్వరమే అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. నాయుడుపేటకు 670 ఇళ్లు మంజూర య్యాయని తెలిపారు. కార్యక్రమంలో ఛైర్‌పర్సన్ మైలారీ శోభారాణి, మాజీ మంత్రి పరసా రత్నం, ఎఎంసి ఛైర్మన్ విజయ భాస్కర్‌రెడ్డి, ఎన్‌డిసిసిబి డైరెక్టర్ కలికి మాధవరెడ్డి, పట్టణ టిడిపి అధ్యక్షుడు కృష్ణారెడ్డి, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

చిట్టమూరులో..

చిట్టమూరు మండలం ఆలేటిపాడు, పెళ్లకూరు, ఎల్లసిరిలో గురువారం జన్మభూమి కార్యక్రమం జరిగింది. స్థానిక సర్పంచులు అధ్యక్షతన కార్యక్రమాలు జరిగాయి. సమస్యలపై వినతిపత్రాలు స్వీకరించారు. రేషన్‌కార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచులు కాకాణి చంద్రయ్య, పోలిన శ్రీనివాసులు, నాగూరమ్మ, ఎంపిడిఒ సురేష్‌బాబు, తహశీల్దార్ చంద్రశేఖర్, ఇఒపిఆర్‌డి వీరబ్రహ్మం, ఎంపిపి మంజులమ్మ, ఎంపిటిసిలు చెంగమ్మ, దువ్వూరు శిల్ప, మండల పార్టీ ఉపాధ్యక్షుడు సుబ్బరామయ్య పాల్గొన్నారు.


నాయుడుపేట: మాట్లాడుతున్న ఎంఎల్‌సి


గూడూరులో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

గూడూరులో..

గూడూరు పట్టణంలోని 10,11వార్డుల్లో శుక్రవారం జన్మభూమి కార్యక్రమం జరిగింది. ఎంఎల్ఎ పాశం సునీల్‌కుమార్ పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కొత్త రేషన్‌కార్డులు పంపిణీ చేశారు. ఛైర్‌పర్సన్ పొనకా దేవసేన ఆధ్వర్యాన గర్భిణులకు సీమంతాలు చేశారు. ప్రజలనుంచి వివిధ సమస్యలపై వినతిపత్రాలు స్వీకరించారు. సంక్రాంతి కానుక పంపిణీ చేశారు. కార్యక్రమంలో కమిషనర్‌చంద్రశేఖర్‌రెడ్డి, అన్నీ శాఖల అధికారులు పాల్గొన్నారు.

స్వచ్ఛ సర్వేక్షన్ సర్వేలో గుర్తింపు

గూడూరురూరల్ : స్వచ్ఛ సర్వేక్షన్ సర్వేలో గుర్తింపు పొంది అవార్డు సాధించేందుకు పట్టణ ప్రజలు సహకరించాలని మున్సిపల్ ఛైర్‌పర్సన్ పొణకా దేవసేనమ్మ తెలిపారు. గురువారం దర్గావీధిలోని షాదీమంజిల్‌లో జన్మభూమి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అనే విషయం తెలుసుకునేందుకు జన్మభూమి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలన్నారు. పట్టణ ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించడంతో పాటు పరిసరాల పరిశుభ్రతకు సహకరించాలన్నారు. చెత్త సేకరణకు వాహనాలు ఏర్పాటు చేశామన్నారు. పట్టణాన్ని స్వచ్ఛ గూడూరుగా తీర్చిదిద్దేందుకు సహకరించాలన్నారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి శ్రీకంతనాథరెడ్డి, ఆర్‌డిఒ అరుణ్‌బాబు, కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ కళాశాలలో..

జన్మభూమి సందర్భంగా స్థానిక పాలిటెక్నిక్ కళాశాలలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల గదులు శుభ్రం చేశారు. పరిసరాలు పరిశుభ్రం చేశారు. కళాశాల నుంచి విద్యార్థులు ఐదు బృందాలుగా ఏర్పడి ఐదు గ్రామాలకు వెళ్లి జన్మభూమిలో పాల్గొన్నారు. కొండగుంట, కాంద్ర, వెడిచర్ల, గాంధీనగర్, చౌటపాళెం వెళ్లి అక్కడ వివిధ కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ విజయ్‌కుమార్, వివిధ శాఖాధిపతులు కల్యాణ్, రాంప్రసాద్, ఏసుదాసు, భవానీశంకర్, మేజర్ శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దొరవారిసత్రంలో..

దొరవారిసత్రం మండలం ఆనేపూడి, కల్లూరు, తనయాలి, పూలతోటలో గురువారం జన్మభూమి నిర్వహించారు. ఎంఎల్‌సి వాకాటి నారాయణరెడ్డి పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. తెలుగుగంగ నీరు ఇప్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపి నెలవల సుబ్రహ్మణ్యం, మాజీ మంత్రి పరసా రత్నం, సతీష్‌రెడ్డి, టాస్క్‌ఫోర్సు రాజ్‌కుమార్, తహశీల్దార్ వెంకటేశ్వరరావు, ఎంపిడిఒ చంద్రశేఖర్, ఇఒపిఆర్‌డి చంద్రశేఖర్, డిప్యూటీ తహశీల్దార్ వసంతమ్మ తదితరులు పాల్గొన్నారు.


కోట: ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

కోటలో..

కోట మండలం పుచ్చలపల్లి, నెల్లూరుపల్లి కొత్తపాళెంలో గురువారం జన్మభూమి నిర్వహించారు. పుచ్చలపల్లిలో ఎంపిడిఒ బ్రహ్మయ్య ఆధ్వర్యాన, కొత్తపాళెం తహశీల్దార్ రాజ్యలక్ష్మి ఆధ్వర్యాన కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా కొత్త రేషన్ కార్డులు ఇచ్చారు. చంద్రన్న కానుక కిట్లు అందజేశారు. బహిరంగ మల విసర్జన వద్దంటూ గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ భావన్నారాయణ, ఆర్‌ఐ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

హుండీ ఆదాయం లెక్కింపు

సూళ్లూరుపేట: సూళ్లూరుపేట చెంగాళమ్మ ఆలయంలో హుండీ ఆదాయాన్ని శుక్రవారం లెక్కించారు. ఛైర్మన్ వెంకటేశ్వర్లురెడ్డి ఆధ్వర్యాన కార్యక్రమం జరిగింది. మూడు నెలల కాలంలో రూ.22,04,470 ఆదాయం వచ్చినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఇఒ శ్రీనివాసులురెడ్డి, పాలకమండలి సభ్యులు యుగంధర్, చిట్టేటి పెరుమాళ్, అలవల సూరిబాబు, ఆకుతోట రమేష్, పిట్ల సుహాసిని, వేనాటి గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.


కుర్చీలు అందజేస్తున్న రాజగోపాల్‌రెడ్డి, తదితరులు

కుర్చీలు పంపిణీ

చిట్టమూరు: మండలంలోని మొలకలపూడి ఉన్నతపాఠశాలలో విద్యార్థులకు గురువారం కుర్చీలు అందజేశారు. స్థానిక పిఎస్ ఉపాధ్యాయుడు రాజు సహకారంతో వీటిని అందజేశారు. పిఎసిఎస్ అధ్యక్షుడు రాజగోపాల్‌రెడ్డి, వాకాడు ఎఎంసి డైరెక్టర్ విజయకుమార్‌రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ చంద్రబాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్తార్ పాల్గొని వీటిని విద్యార్థులకు అందజేశారు. కుర్చీలతో పాటు ప్యాడ్లు కూడా అందించారు. పదోతరగతి విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని కోరారు. వీటికోసం ఉపాధ్యాయుడు రాజు రూ.20వేలు వెచ్చించారు. స్థానికులు ఆయన్ను అభినందించారు.

స్వచ్ఛతపై ర్యాలీ

చిట్టమూరు: చిట్టమూరు మండలం వళ్లీపురం ప్రాథమిక పాఠశాల విద్యార్థులు గురువారం స్వచ్ఛతపై ర్యాలీ నిర్వహించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, బహిరంగ మల, మూత్ర విసర్జన నిర్మూలించాలని నినాదాలు చేస్తూ గ్రామంలో ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రతపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. మరుగుదొడ్లు వినియోగించాలని కోరారు. కార్యక్రమంలో హెచ్‌ఎం సుబ్బారెడ్డి, ఉపాధ్యాయులు సురేష్, భువనేశ్వరి, సరస్వతి, శేషుకుమారి తదితరులు పాల్గొన్నారు.


ర్యాలీ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

పక్షుల పండుగ విజయవంతానికి కృషి

గూడూరురూరల్: సూళ్లూరుపేటలో ఈనెల 7,8,9 తేదీల్లో జరిగే పక్షుల పండుగ విజయవంతం చేయాలని ఆర్‌డిఒ అరుణ్‌బాబు తెలిపారు. గురువారం పట్టణంలో అధికారులు, విద్యార్థులు కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. ఆర్‌డిఒ కార్యాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీ టవర్‌క్లాక్ సెంటరు వరకు కొనసాగింది. అక్కడ జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సూళ్లూరుపేట సమీపాన నేలపట్టు, అటకానితిప్ప, బివిపాళెం ప్రాంతాల్లో విడిది చేసిన పక్షులను వీక్షించే అవకాశం ఉందన్నారు. విదేశాల నుంచి పక్షులు పెద్దసంఖ్యలో ఇక్కడ వస్తాయన్నారు. ఏటా పక్షులు ఇక్కడకు వచ్చి వెళ్తుంటాయన్నారు. పక్షులు ఎక్కువగా ఉండే జనవరిలో ఫ్లెమింగో ఫెస్టివల్‌ను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని తెలిపారు. ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో డిఎస్‌పి రాంబాబు, అధికారులు, స్వచ్ఛంధసంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.



ర్యాలీ ప్రారంభిస్తున్న డిఎస్‌పి

సంక్షేమ కార్యక్రమాలకు పెద్ద పీట

చిల్లకూరు: చిల్లకూరు మండలం ముత్యాలపాడులో గురువారం జన్మభూమి జరిగింది. కార్యక్రమంలో ఎంఎల్ఎ పాశం సునీల్‌కుమార్ పాల్గొని మాట్లాడుతూ ప్రజాసమస్యలు పరిష్కరించేందుకు జన్మభూమి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గూడూరు నియోజకవర్గంలో పేదలకు పక్కాఇళ్లు, పింఛన్లు, రేషన్‌కార్డులు మంజూరు చేయాలని అధికారులను కోరారు.

ముత్యాల పాడుకు 50 పక్కాఇళ్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. 20మందికి వితంతు పింఛన్లు, నలుగురు వికలాంగులకు కొత్త పింఛన్లు ఇస్తున్నట్లు తెలిపారు. పాఠశాల అభివృద్ధికి రూ.5లక్షలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధికి రూ.8కోట్లు మంజూరయ్యాయని వివరించారు. చిల్లకూరు మండలానికి రూ.1.60కోట్లు మంజూరు చేస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ఎంపిపి రమాదేవి, తహశీల్దార్ కె.వి.రమణయ్య, గ్రామసర్పంచ్ మన్నెం శ్రీనివాసులు, టిడిపి నాయకులు ప్రవీణ్‌రెడ్డి, ఎంపిటిసిలు, సర్పంచులు పాల్గొన్నారు.

దళితులకు ఆలయ ప్రవేశం

చిట్టమూరు : చిట్టమూరు మండలం ఆలేటిపాడులో గురువారం జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ దళితులు తమకు ఆలయంలో ప్రవేశం కల్పించడంలేదని తహశీల్దార్ చంద్రశేఖర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ వ్యవహారానికి సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. గ్రామంలో అగ్రవర్ణాలు కలిసి వెంకటేశ్వరస్వామి ఆలయం నిర్మించారు. ఆలయంలోకి దళితులకు ప్రవేశం లేదని చెప్పారు. దాంతో దళితులకు ఆలయ ప్రవేశం లేకుండా పోయింది. ఆలేటి పాడులో జన్మభూమి జరిగింది. దాంతో అధికారుల దృష్టికి ఈ సమస్య తీసుకెళ్లారు. తహశీల్దార్ చంద్రశేఖర్ స్పందించి దళితులను ఆలయంలోకి తీసుకెళ్లి ప్రత్యేకంగా పూజలు చేయించారు. అనం తరం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో విలేకరులతో మాట్లా డుతూ ఇలాంటి చర్యలు సరైనవి కావన్నారు. ఎక్కడైనా ఇలాంటివి జరుగుతున్నట్లు మా దృష్టికి వస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.


దళితులను ఆలయానికి తీసుకెళ్తున్న తహశీల్దార్

సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి - కావలి

కావలి పట్టణంలో అపరిష్కృతంగా ఉన్న ప్రజాసమస్యలను పరిష్కరించాలని సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య డిమాండ్ చేశారు. గురువారం స్థానిక తుమ్మలపెంట రోడ్డులోని మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో జరిగిన జన్మభూమి - మాఊరు కార్యక్రమంలో టీమ్ లీడర్ మున్సిపల్ డిఇ కె.విజయలక్ష్మికి వినతిపత్రం సమర్పించారు. ఆయన మాట్లాడుతూ కావలి పట్టణం గ్రేడ్-1 మున్సిపాలిటీగా ఉన్నా ప్రజల సమస్యలు ఎక్కడివి అక్కడే అపరిష్కృతంగా ఉన్నాయన్నారు. రోడ్లు, డ్రైనేజీ, పారిశుధ్య సరిగా లేనందున దోమలు అధికమై ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. మున్సిపాలిటి సరఫరా చేసే తాగునీరు కలుషితంగా వస్తున్నాయని ఆరోపించారు. తాగునీటిని ఎప్పటికప్పుడు శుభ్రపరచి సరఫరా చేయాలని కోరారు. పట్టణంలో భూగర్భ డ్రైనేజిని ఏర్పాటు చేసి పట్టణ పారిశుధ్యాన్ని కాపాడాలని కోరారు. 6వ వార్డు రాజీవ్ నగర్, బాలాజీ వీధిలో సైడు కాలువలు నిర్మించాలని కోరారు. పట్టణంలో నివసించే చిరువ్యాపారులు, చేతి వృత్తులవారు, భవన నిర్మాణ కార్మికులు, వ్యవసాయ కార్మికులు, నిరుద్యోగులకు బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేయాలని కోరారు. విలేజ్ మాల్స్‌ను ఉపసంహరించుకోవాలన్నారు. రేషన్ షాపుల ద్వారానే ప్రజలకు నిత్యావసర వస్తువులను అందించాలన్నారు. పొదుపు రుణాలను మాఫీ చేసి కొత్త రుణాలను మంజూరు చేయాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటిని టిడిపి ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ఉపాధ్యక్షులు తాళ్లూరు మాల్యాద్రి, పట్టణ సిపిఎం ఆర్గనైజింగ్ కమిటి సభ్యులు వి.మల్లికార్జునరావు, ఎస్.వెంకయ్య, బి.వెంకటేశ్వర్లు, షేక్.అమీర్‌బాషా, సిఐటియు నాయకులు షేక్.ఆబిద్, ఎస్‌కె.మునాఫ్, టి.సుబ్బరామశర్మ, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు


వినతిని అందజేస్తున్న నాయకులు


మాట్లాడుతున్న బీద రవిచంద్ర

మంత్రి లోకేష్ పర్యటనపై సమీక్ష

ప్రజాశక్తి - కావలిరూరల్

పంచాయితీరాజ్‌శాఖ మంత్రి లోకేష్ కావలికి 8న రానున్న సందర్భంగా లోపాలు లేకుండా ఏర్పాట్లు చేసి సభను విజయవంతం చేయాలని ఎంఎల్‌సి బీద రవిచంద్ర అధి కారులను కోరారు. గురువారం మం డలంలోని తుమ్మలపెంట రెసిడెన్షియల్ పాఠశాలలో ఆయన వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి లోకేష్ మొదటిసారి కావలికి పర్యటిస్తున్నందున అధికారులు, అనధికారులు జాగ్రత్తలు తీసుకుని ఏర్పాట్లు చేయాలన్నారు. పోలీసుశాఖ ఏర్పాట్లను కట్టుదిట్టం చేసి సభ విజయవంతానికి తోడ్పడాలని సూచించారు. 8న తుమ్మలపెంట రెసిడెన్షియల్ పాఠశాలలో మధ్యాహ్నం 1 గంటకు సభ జరుగుతుందన్నారు. సక్రమంగా లేని రోడ్లపై ఆర్అండ్ బి అధికారులు దృష్టి సారించి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డిఎస్‌పి కె.రఘు, ఆర్‌డిఓ ఇస్కా భక్తవత్సలరెడ్డి, ఎంపిపి పర్రి మహేశ్వరి, నుడా డైరక్టర్ పాలడుగు రంగారావు, మాజీ జెడ్‌పిటిసి నాయుడు రాంప్రసాద్, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

విరాళం అందజేత

ప్రజాశక్తి - కొండాపురం

మండలంలోని గొట్టిగుండాల యుపి పాఠశాలలో జాతీయ నాయకుల చిత్రపటాల ఏర్పాటుచేసేందుకు ఆ పాఠశాల పూర్వవిద్యార్థి బషిరెడ్డి రాఘవరెడ్డి గురువారం రూ.10వేలు విరాళంగా ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి సాయం చేస్తున్నందుకు ఆనందంగా ఉందన్నారు. హెచ్‌ఎం ఎ.సుబ్బారావుకు ఈ నగదును అందించారు. ఆయనను హెచ్‌ఎం, పాఠశాల ఉపాధ్యాయులు సిహెచ్.బ్రహ్మయ్య, ఎ.బ్రహ్మయ్య, పద్మావతి, రమణమ్మ, టీచర్లు, తహశీల్దారు డి.ప్రమీల అభినందించారు.


ప్రదర్శన చేస్తున్న విద్యార్థులు

'ఆత్మగౌరవ దీక్ష' ర్యాలీ

ప్రజాశక్తి - దగదర్తి

మండల పరిధిలోని ఉలవపాళ్ల అరుంధతి వాడలో ఉన్న ప్రాథమిక పాఠశాల విద్యార్థులు గురువారం ఆత్మగౌరవ దీక్షపై ర్యాలీ చేపట్టారు. జన్మభూమి - మాఊరు కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు బహిరంగ మలవిసర్జన చేయొద్దంటూ నాటక ప్రదర్శన చేశారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయలు ఆదిశేషయ్య మాట్లాడుతూ ప్రతిఒక్కరూ మరుగుదొడ్లు నిర్మించుకుని వినియోగించుకోవాలనిన్నారు.

కార్యక్రమంలో సర్పంచ్ ఇండ్ల వెంకటసుబ్బయ్య, పంచాయితీ కార్యదర్శి విజయదుర్గ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న వంటేరు వేణుగోపాల్‌రెడ్డి

పట్టుదలతో చదివితే ఉన్నత శిఖరాలు

ప్రజాశక్తి - జలదంకి

విద్యార్థులు పట్టుదలతో చదివితే ఉన్నత స్థాయికి వెళ్ళొచ్చని కావలి మాజీ శాసనసభ్యులు, వైసిపి రాష్ట్ర రాజకీయ సలహా కమిటి సభ్యులు వంటేరు వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. గురువారం శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలను బ్రాహ్మణక్రాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన విద్యార్థులకు మెమోంటోలు, బహుమతులను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ పాఠశాల పూర్వవిద్యార్థిగా ఈ వేడుకల్లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో వంటేరు జయచంద్రారెడ్డి, మలిరెడ్డి రవీంద్రరెడ్డి, సురే మదన్ మోహన్‌రెడ్డి, వేమిరెడ్డి రామ్మోహన్‌రెడ్డి, మండలంలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బ్రెయిలీకి ఘన నివాళి

కావలి : స్థానిక జనతాపేట విశ్వశాంతి ఇంగ్లీషు మీడియం పాఠశాలలో గురువారం దివ్యాంగుల సేవాసంస్థ ఆధ్వర్యంలో లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలు జరిగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రెండో పట్టణ ఎస్.ఐ.చల్లావాసు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ లూయిస్ బ్రెయిలీ అంధుల దైవమన్నారు. ఈ సందర్భంగా అంధుడు కర్ణ తిరుపతిరెడ్డి, అంధురాలు ఎస్‌కె.మున్నిలను సత్కరించి నూతన వస్త్రాలను బహుకరించారు. కార్యక్రమం ఆ సంస్థ అధ్యక్షులు టి.సి.మాల్యాద్రినాయుడు అధ్యక్షతన జరిగింది. సంస్థ గౌరవాధ్యక్షులు షేక్.ఖా దర్‌బాషా, సలహాదారులు సయ్యద్ ఫని బాష, గుర్రాల సుబ్బ రాయుడు, ఎస్‌సి, ఎస్‌టి సెల్ మెంబర్ మాల కొండారెడ్డి, విశ్వ శాంతి కరస్పాండెంట్ డి.వి. రమణయ్య, ఆలూరు విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

డిఎం ఛానల్‌కు నీరు విడుదల

ప్రజాశక్తి - దగదర్తి

దగదర్తి - ముంగమూరు కాలువకు సాగునీటిని కలెక్టర్ ముత్యాలరాజు గురువారం కాలువకు సాగునీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 20 ఏళ్ల నుంచి ఈ కాలువ పూడిపోయిఉండేదన్నారు. ఈ కాలువను పునరుద్ధరించడానికి రూ.130కోట్లను మంజూరు చేశారని తెలిపారు. ప్రస్తుతం ఈ కాలువ ద్వారా నారాయణపురం, దామవరం చెరువులకు వారం రోజులు నీరందించి, తర్వాత అనంతవరం, మిగతా చెరువులకు అందిస్తారని వారు తెలిపారు. వీలై నంత త్వరగా జపాన్ నిధులతో పూర్తిగా కాలువ పనులు చేపడతా మన్నారు.కార్యక్రమంలో కావలి ఆర్‌డిఒ ఇస్కా భక్తవత్సలరెడ్డి, ఇరిగేషన్ అధికారులు, తహశీల్దారు, ఎంపిడిఒ, రాజధాని నిర్మాణ సలహా కమిటి సభ్యులు బీద మస్తాన్‌రావు, మాలేపాటి సుబ్బానాయుడు పాల్గొన్నారు.


కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టరు, బీద

నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం

ప్రజాశక్తి - జలదంకి

నియోజకవర్గ అభివృద్దే తన ధ్యేయమని ఉదయగిరి శాసనసభ్యులు బొల్లినేని వెంకటరామారావు తెలిపారు. గురువారం మండలంలోని చోడవరంలో జన్మభూమి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం సర్పంచి మర్రి నాగమణి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జలదంకి మండల ప్రజల దాహార్తి తీర్చేందుకు 14వ మైలువద్ద అసంపూర్తిగా ఉన్న సమ్మర్‌స్టోరేజ్ పనులకు భూమిపూజ చేశామన్నారు. కావలి కాలువ ఆధునీకరించడం వలన వర్షాలు లేకపోయినా మండలానికి సాగునీరు అందుతోందన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ పూనూరు భాస్కర్‌రెడ్డి, చిట్టాబత్తిన మస్తాన్‌రెడ్డి, లింగంగుంట దశరథ రామానా యుడు, స్వర్ణ కొండపనాయుడు, మర్రి మాలకొండయ్య, మర్రి రామారావు, గ్రామస్తులు, అధికారులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంఎల్ఎ బొల్లినేని

సమస్యలు తెలుసుకునేందుకే జన్మభూమి

ప్రజాశక్తి - దగదర్తి

ప్రజల కష్టాలను తెలుసుకుని పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జన్మభూమి - మా ఊరు కార్యక్రమాన్ని చేపట్టారని రాజధాని నిర్మాణ సలహా కమిటి సభ్యులు బీద మస్తాన్‌రావు అన్నారు. గురువారం మండల పరిధిలోని చవడపుత్తేడులో జన్మభూమి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల కష్టాలు తెలుసుకుని ఎప్పటికప్పుడు వారి సమస్యలను తీర్చేందుకు చంద్ర బాబునాయుడు కష్టపడు తున్నారన్నారు. కార్య క్రమంలో ఎంఆర్‌ఒ, ఆర్‌డిఒ ఇస్కా భక్త వత్సలరెడ్డి, టిడిపి నాయ కుడు మాలెపాటి సుబ్బా నాయుడు, విఆర్ ఒలు, సీనియర్ అసిస్టెంట్ భరత్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న బీద మస్తాన్‌రావు

దళిత వాడలకు నిధులు కేటాయించరూ..

ప్రజాశక్తి - కావలి

దళితవాడైన 10వ వార్డుకు నిధులు కేటాయించాలని, ఆ వార్డు కౌన్సిలర్ కుందుర్తి సునీత ప్రభుత్వాన్ని కోరారు. గురువారం స్థానిక ఆత్మకూరు బాలకోటయ్య ప్రాథమిక మున్సిపల్ పాఠశాల ఆవరణంలో "జన్మభూమి - మాఊరు" కార్యక్రమం మున్సిపల్ డిఇ కె.విజయలక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఎస్‌సి, ఎస్‌టి ఉపప్రణాళిక ప్రకారం దళిత వాడలకు రావాల్సిన అభివృద్ధి నిధులలో వివక్ష చూపుతూ కావలి మున్సిపల్ పాలకవర్గం నిధులు కేటాయించడం లేదని ఆమె ఆరోపించారు. కార్యక్రమంలో డిఆర్ యుసిసి మెంబర్ కుందుర్తి కామయ్య, వైసిపి రాష్ట్ర ట్రేడ్ యూనియన్ కార్య దర్శి కుందుర్తి శ్రీనివా సులు, మత్స్యకార సొసైటి కార్యదర్శి మొల తాటి విజయ్ కుమార్, వైసిపి జిల్లా కార్యదర్శి పఠాన్ జిలానీఖాన్, ఆత్మకూరు కృపారావు, ఎర్రమాల శ్రీనివాసులు, గాలంకి మనుతేజ, కుందుర్తి దేవయ్య, దగ్గుమాటి బ్రహ్మయ్య పాల్గొన్నారు.


రేషన్‌కార్డులను పంపిణీ చేస్తున్న సునీత

రాష్ట్రాభివృద్ధికే నదుల అనుసంధానం : ఆనం

ప్రజాశక్తి-ఆత్మకూరురూరల్

రాష్ట్రాభివృద్ధి కోసమే సిఎం చంద్రబాబునాయుడు నదుల అనుసంధానం చేస్తున్నట్లు మాజీ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. ఆత్మకూరు మండలం పడకండ్ల గ్రామంలో గురువారం జన్మభూమి-మాఊరు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి కోసమే నదుల అనుసంధానం చేస్తున్నట్లు తెలిపారు. గోదావరిలో వృథాగా పోతున్న మూడు వేల టిఎంసిల నీటిలో కనీసం 300 టిఎంసిల నీటిని తరలించినట్లయితే కరువు లేని రాష్ట్రంగా మారుతుందన్నారు. నదు ల అనుసంధానం తప్పనిసరని ఆయన తెలిపారు. పడకండ్ల గ్రామంలో 251 ఫించన్లు ఇస్తున్నామన్నారు. ఈ గ్రామానికి తారురోడ్డు వేసేందుకు కృషి చేస్తానన్నారు. ఎపిఐఐసి ఛైర్మన్ కృష్ణయ్య మాట్లాడుతూ ప్రజల్ని చైతన్యం చేసేందుకే జన్మభూమి కార్యక్రమమన్నారు. కార్యక్రమంలో ఎన్‌డిసిసి ఛైర్మన్ మెట్టుకూరు ధనుంజయరెడ్డి, మాజీ ఎంఎల్‌ఎ కంచర్ల శ్రీహరినాయుడు, సర్పంచి రాములమ్మ, ఆత్మకూరు టిడిపి టౌన్, రూరల్ అధ్యక్షులు సిహెచ్ ఆదిశేషయ్య, ఎస్.పెంచలయ్యచౌదరి, కార్యదర్శి విజయభాస్కర్‌రెడ్డి, మాజీ మార్కెటింగ్ కమిటీ ఛైర్మన్ ఐవి రమణారెడ్డి, బట్టేపాడు పిఎసిఎస్ అధ్యక్షుడు వి.మల్లిక్‌రెడ్డి, నరసయ్య పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఆనం రామనారాయణరెడ్డి

వేర్వేరు చోట్ల జన్మభూమి సభలు

ప్రజాశక్తి-దుత్తలూరు

మండలంలోని పాపంపల్లి గ్రామంలో గురువారం జన్మభూమి-మా ఊరు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిపి రవీంద్రబాబు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధే జన్మభూమి-మా ఊరు ఉద్దేశమనీ, టిడిపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటిదాకా ఒకటో తేదీకే ఫించను ఇస్తుందని, ఇలా ఏ ప్రభుత్వమూ చేయలేదన్నారు. అనంతరం చంద్రన్న కానుకలు పంపిణీ చేశారు. నూతన రేషన్‌కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆరు అర్జీలు అందాయి. జడ్‌పిటిసి మల్లిఖార్జున, ఎంపిడిఓ డివి నరసింహరావు, నందిపాడు సొసైటీ అధ్యక్షుడు తలసాని సుబ్బారెడ్డి, మురళి పాల్గొన్నారు.

సీతారాంపురం: సమస్యల పరిష్కారానికి జన్మభూమి-మా ఊరు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తహసీల్దారు కోటేశ్వరరావు తెలిపారు. మండలంలోని దేవిశెట్టిపల్లి పంచాయతీలో ఈ కార్యక్రమం నిర్వహించారు. పలు శాఖల అధికారులు మాట్లాడుతూ సమస్యలు ఏవైనా ఉంటే అర్జీల రూపంలో తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు కోటేశ్వరరావు, ఎంపిడిఓ కిరణ్‌కుమార్, ఎంఇఓ మస్తాన్‌వలి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ సుదర్శన్‌బాబు, పిఆర్ ఎఇ శ్రీనివాసరాజు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

బహిరంగ మలవిసర్జన నేరమంటూ సీతారామపురానికి చెందిన ఆదర్శ పాఠశాల విద్యార్థులు బస్టాండు సెంటర్ వరకు ప్లకార్డులు చేతబట్టి ర్యాలీ నిర్వహించారు. బహిరంగ మలవిసర్జన వల్ల కలిగే అనర్థాలను ప్రచారం చేశారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ చెంబు విధానం పోగొట్టి ప్రతి ఒక్కరు మరుగుదొడ్డి నిర్మించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉదయగిరి: మండలంలోని ఆర్లపడియ పంచాయతీలో గురువారం జన్మభూమి సభ నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ప్రత్యేకాధికారి నారాయణ హాజరయ్యారు. గ్రామంలో ఐదుగురికి కొత్త రేషన్‌కార్డులు మంజూరయ్యాయని, 45 మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు, రుణ మాఫీ బాండ్లను అందజేశారు. బాలింతలకు సీమంతం కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు వెంకటసునీల్, ఇన్‌ఛార్జి ఎంపిడిఒ ఫణి పవన్‌కుమార్, సర్పంచ్ మాల్యాద్రి, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

సంగం: మండలంలో మక్తాపురం, పడమటిపాళెం గ్రామాల్లో గురువారం జన్మభూమి -మాఊరు గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అటవీశాఖ అధికారి పి.రామ్మోహన్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందించేందుకు జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నూతన రేషన్‌కార్డులు, పెన్షన్లు, పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మక్తాపురం సర్పంచ్ బుజ్జమ్మ, పడమటిపాళెం సర్పంచి పెంచలయ్య, ఎంపిడిఓ రఫీఖాన్, తహసీల్దారు షఫీమాలిక్ పాల్గొన్నారు.

మర్రిపాడు: మండలంలోని కంపసముద్రం, బ్రాహ్మణపల్లి, ఏపిలగుంట గ్రామాల్లో గురువారం జన్మభూమి-మా ఊరు గ్రామసభలు నిర్వహించారు. మూడు గ్రామాల్లో కలిపి 128 అర్జీలు అందాయి. ఆయా గ్రామాల్లోని సమస్యల్ని ప్రజలు అధికార్ల దృష్టికి తీసుకొచ్చారు.ఏపిలగుంట గ్రామంలో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. గర్భిణులకు సీమంతం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, తహసీల్దారు పద్మావతి, ఎంపిడిఒ చంద్రశేఖర్, డిప్యూటీ తహసీల్దారు రవికుమార్ పాల్గొన్నారు.


మహిళలకు సీమంతం కార్యక్రమం చేస్తున్న అధికారులు

కుటీర పరిశ్రమలపై అవగాహన అవసరం


మాట్లాడుతున్న సైరెడ్ డైరెక్టర్ శ్రీనివాసులు

ప్రజాశక్తి-ఆత్మకూరు

మహిళలు కుటీర పరిశ్రమలపై అవగాహన పెంచుకుని స్వయం సమృద్ధి సాధించాలని స్వర్ణభారత ట్రస్టు సైరెడ్ సంస్థ డైరెక్టర్ కొప్పవరపు శ్రీనివాసులు అన్నారు. కార్మిక శాఖ, వైద్యాధికారులు స్వర్ణభారత ట్రస్టు వారి సౌజన్యంతో బీడీ కార్మికులకు ఇతర వృత్తులపై శిక్షణ, అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఆత్మకూరు పట్టణంలోని స్త్రీ శక్తి భవన్ సమావేశమందిరంలో జరిగిన ఈ కార్యక్రమానికి సైరెడ్ (గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ) డైరెక్టర్ శ్రీనివాసులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్ణ భారత ట్రస్టు సౌజన్యంతో శిక్షణ ఇచ్చి పలు వృత్తుల ద్వారా వారి ఆర్థిక వృద్ధి సాధించేందుకు కృషి చేస్తుందన్నారు. బీడీ కార్మికులుగా ఉంటున్న మహిళలు ఆపని చేస్తూ అనారోగ్యాలకు గురవుతున్నారని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీడీ కార్మికులు ఇతర వృత్తులు చేపట్టాలని సూచిస్తున్న విషయాన్ని గుర్తు చేసుకోవాలన్నారు. దీనికి సంబంధించి శిక్షణిస్తున్నామని తెలిపారు. శిక్షణకు 18 సంవత్సరాల నుంచి 40 సంవత్సరా ల్లోపు మహిళలు అర్హులని తెలిపారు. స్వర్ణ భారత ట్రస్టు భవనంలో శిక్షణలో పాల్గొంటే ఉచిత భోజన, వసతి సదుపాయం ఉంటుందని తెలిపారు. కార్మిక శాఖ ఆసుపత్రి డాక్టర్ సి.హెచ్.శ్రీనివాసులు మాట్లాడుతూ తమ ఆసుపత్రికి ఎందరో మహిళా బీడీ కార్మికులు నిత్యం అనారోగ్యం పాలై వస్తుంటారని తెలిపారు. వారికి ఈ వృత్తి మానాలని అవగాహన కల్పిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఫార్మసిస్టు కె.నాగార్జున, మల్లిఖార్జున, బీడీ కంపెనీల నిర్వాహకులు ఖాజారంతుల్లా, మహబూబ్‌బాషా పాల్గొన్నారు.

లబ్ధిదారులకు రెగ్యులరైజేషన్ పత్రాలు

ప్రజాశక్తి-ఆత్మకూరు

ఆత్మకూరు మునిసిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో నివశిస్తున్న పేదలైన లబ్ధిదారులకు వారు నివశిస్తున్న ప్రభుత్వ స్థలాన్ని రెగ్యులరైజ్ చేసి ముఖ్యమంత్రి ద్వారా పట్టాలు అందజేస్తున్నట్లు మునిసిపల్ కమిషనర్ వి.శ్రీనివాసరావు తెలిపారు. గురువారం జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా మునిసిపల్ పరిధిలోని 18,19,20 వార్డులకు గాను స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయా వార్డులకు చెందిన వైసిపి కౌన్సిలర్లు గంధళ్ల లక్ష్మమ్మ, కొండా స్వరూప రాణి, నందవరం మిరియం అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మునిసిపల్ పరిధిలోని పలువురు దళితులు, గిరిజనులు నివశిస్తున్న స్థలాలకు మునిసిపల్ అధికారులు కొలతల మేరకు ఆయా స్థలాలను వారికే సొంత పట్టాలు ఇచ్చి సుమారు 500 మందికి అందజేస్తున్నట్లు తెలిపారు. శనివారం నెల్లూరుకు రానున్న సిఎం చంద్రబాబునాయుడు చేతుల మీదుగా కొందరికి పట్టాలు అందజేస్తామని తెలిపారు. మిగిలిన వారికి మునిసిపల్ కార్యాలయంలో అందజేస్తామన్నారు. మూడు వార్డుల్లో 40 మందికి నూతన ఫించన్లు, పది రేషన్‌కార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ రాగి వనమ్మ, వైస్ ఛైర్మన్ టి. చంద్రారెడ్డి, స్పెషల్ డిటి మదుసూధన్‌రావు, సిడిపిఒ ఉషారాణి,తెలుగు మహిళ అధ్యక్షురాలు పులిమి శైలజరెడ్డి, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కమిషనర్ శ్రీనివాసరావు

ఫ్లెక్సీలు చించేశారని ఫిర్యాదు

ప్రజాశక్తి-ఆత్మకూరు

ఇటీవల ఆత్మకూరు పరిసర ప్రాంతాల్లో ఆత్మకూరు నియోజకవర్గ టిడిపి మాజీ ఇన్‌ఛార్జి గూటూరు మురళీ కన్నబాబు వర్గీయులు నూతన సంవత్సర వేడుకలు, రానున్న సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో మురగళ్ల, నారంపేట తదితర ప్రాంతాల్లో ఉన్న కన్నబాబు ఫ్లెక్సీలను గుర్తు తెలియని వ్యక్తులు చించివేశారు. ఈ మేరకు ఆత్మకూరు ఎస్ఐ షేక్ ఖాజీబాబుకు కన్నబాబు గ్రూపుకు చెందిన వారు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో సాగునీటి సంఘం అధ్యక్షుడు పచ్చా వెంగయ్యానాయుడు, మాజీ మండల కమిటీ అధ్యక్షులు దావా పెంచలరావు, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు మొగల్ యస్థానీ, నాయకులు కొండా ఓంకార్ పాల్గొన్నారు.

8న నైపుణ్యాభివృద్ధిపై సదస్సు

ప్రజాశక్తి-ఉదయగిరి

ఉదయగిరి లోని మెరిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో సాంకేతిక విద్యాభివృద్ధిలో మెలకువలు, అవగాహనపై సదస్సు నిర్వహిస్తున్నట్లు యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాల ఆడి టోరియంలో 8న ఉదయం తొమ్మిది గంటలకు నిర్వహించే ఈ సదస్సులో ప్రముఖ వక్తలు షఫీ, సత్యవాణి, సుధీర్‌కుమార్, ప్రాసమణి కృష్ణయ్య తదితరులు పాల్గొని

పలువురికి ఎంఎల్‌ఎ పరామర్శ

ప్రజాశక్తి-ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలోని ఇటీవల అనారోగ్యానికి గురైన పలువురిని గురువారం ఎంఎల్‌ఎ మేకపాటి గౌతమ్‌రెడ్డి పరామర్శించారు. ఇటీవల అనారోగ్యానికి గురై శస్త్ర చికిత్సలు చేయించుకున్న ఆత్మకూరు పంచాయతీ మాజీ సర్పంచ్ గుండాల హనుమాన్‌రెడ్డిని పరామర్శించారు. గతనెలలో గుండెపోటుకు గురై మృతి చెందిన ఉపాధ్యాయుడు అక్బర్, రైతు చల్లా హజరత్‌రెడ్డి కుటుంబాలను పరామర్శించారు. అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న చిరు వ్యాపారి కృష్ణ కుటుంబాన్ని పరామర్శించి ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు పట్టణ వైసిపి అధ్యక్షులు అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, నాయకులు సూరా భాస్కర్‌రెడ్డి, ఉల్సా పెంచలయ్య, నోటి వినయకుమార్‌రెడ్డి, కేతా వేణుగోపాల్‌రెడ్డి, కొప్పోలు చిన్నపరెడ్డి, నందవరం ప్రతాప్, ముజీబ్, ఎస్‌కె అలాం, సురేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

18 ఉర్దూ పాఠశాలల అప్‌గ్రేడ్

ఎఎస్‌పేట: జిల్లాలో 18 ఉర్దూ ప్రాథమిక పాఠశాలలను అప్‌గ్రేడ్ చేసి యుపి పాఠశాలలుగా అభివృద్ధి పరిచామని సర్వశిక్షణ అభియాన్ ఎఎంఒ ఎస్.అబ్దుల్ హమీద్ తెలిపారు. గురువారం ఆయన ఎ.ఎస్.పేటలో ఆత్మగౌరవ దీక్షలో భాగంగా జెడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో 18 ఉర్దూ ప్రైమరీ పాఠశాలలను యుపి స్కూళ్లుగా అప్‌గ్రేడ్ చేయడం వల్ల ముస్లిం విద్యార్థులు తమ మాతృభాషలో చదువు కునేందుకు అవకాశం ఉంటుందన్నారు. త్వరలో మూడు భవనాలను మంజూరు చేస్తామన్నారు. వాలంటీర్లను కూడా మంజూరు చేస్తామన్నారు. అడిగిన వెంటనే విద్యార్థులకు టిసిలు ఇచ్చిన ఎ.ఎస్.పేట హెచ్‌ఎం వెంకటేశ్వరరావును ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఎఎంఒ ఖాజామొహిద్దీన్, ఎంపిడిఒ డివి రమణయ్య, ఎంపిటిసి షబ్బీర్, సిఆర్‌పి ఎం.డి.రఫీ, ఉర్దూ స్కూల్ హెచ్‌ఎం షేక్ గౌస్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా పక్షుల పండుగ ఏర్పాట్లు



ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఎంఎల్‌సి వాకాటి, పరసారత్నం

సూళ్లూరుపేట: సూళ్లూరుపేటలో ఈ నెల ఏడోతేదీ నుంచి పక్షుల పండుగ ప్రారంభం కానుంది. పక్షుల పండుగ ఏర్పాట్లు ముమ్మరం చేశారు. 7,8,9 తేదీల్లో పక్షుల పండుగ నిర్వహించేందుకు రంగం సిద్ధం చేశారు. పండుగ కోసమని ప్రభుత్వం రూ.3కోట్లు కేటాయించింది. పండుగ నిర్వహించే ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానాన్ని చదును చేసి గ్రావెల్ వేసి సిద్ధం చేశారు. ప్రాంగణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. చలువ పందిళు ,, స్టాల్స్ ఏర్పాటుకు షామియానాలు సిద్ధం చేస్తున్నారు. పక్షుల పండుగ నిధులతో పట్టణంలోని రోడ్లకు మరమ్మతులు చేస్తున్నారు. 18 స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నారు. వ్యవసాయశాఖ, ఉద్యానవనశాఖ, అటవీ, పశుసంవర్ధక శాఖ, డిఆర్‌డిఎ, మెప్మా, వైద్య ఆరోగ్యశాఖ పక్షుల పండుగ ప్రాంగణంలో స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నారు. కలెక్టరు ముత్యాలరాజు, పర్యాటకశాఖ పిడి జయప్రకాష్ పండుగ ఏర్పాట్లపై పలుమార్లు అధికారులతో సమీక్ష నిర్వహించారు. పండుగలో భాగంగా ఫ్లెమింగో ఫెస్టివల్



స్టాల్స్ ఏర్పాటుకు చర్యలు

సిడిని తమిళ, తెలుగుభాషల్లో విడుదల చేశారు. పక్షుల పండుగపై విస్తృతంగా ప్రచారం చేపట్టారు. వివిధ రకాల పోటీలు నిర్వహించేందుకు ప్రాంగణాలు సిద్ధం చేశారు. బివిపాళెం, అటకానితిప్ప, నేలపట్టు రేవులకు వాహనాలు సులువుగా వెళ్లేందుకు వీలుగా రహదారులు నిర్మిస్తున్నారు. నేలపట్టు, అటకానితిప్పలో సందర్శకులకు ఇబ్బంది కలుగకుండా తగిన ఏర్పాట్లు చేపట్టారు. పిల్లలను ఆకట్టుకునే విధంగా వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహించేందుకు రంగం సిద్ధం చేశారు. సందర్శకులను దృష్టిలో ఉంచుకుని పట్టణంలోని పలు ప్రాంతాల్లో సామూహిక మరుగుదొడ్లు ఏర్పాటు చేస్తున్నారు. సూళ్లూరుపేట మున్సిపాలిటీ ఆధ్వర్యాన ప్రధాన రహదారి పొడవునా లైట్లు ఏర్పాటు చేస్తున్నారు.

నేడు 2కె రన్

పక్షుల పండుగ నేపథ్యంలో శుక్రవారం సూళ్లూరుపేటలో 2కె రన్ నిర్వహించేం దుకు ఏర్పాట్లు చేశారు. నాయుడుపేట ఆర్‌డిఒ శీనానాయక్ ఆధ్వర్యాన కార్యక్రమం జరుగుతుంది. విద్యార్థులు, అధికారులు కలిసి 2కెరన్ చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు.

పిఎస్‌ఎల్‌వి సి-40 ప్రయోగం వాయిదా

సూళ్లూరుపేట: శ్రీహరికోటలోని సతీష్ థావన్ అంతరిక్ష కేంద్రం నుంచి ఈ నెల 10న పిఎస్‌ఎల్‌వి ద్వారా కార్టోశాట్‌తో నింగిలోకి పంపే మరో 30 దేశ, విదేశ సూక్ష్మ ఉపగ్రహాల ప్రయోగం వాయిదా పడింది. ప్రయోగం ఈ 12వతేదీన ఉదయం 9.28గంటలకు జరుపుతున్నట్లు షార్ ఉన్నతాధికారులు తెలిపారు. స్వదేశీ ఉపగ్రహాల్లో ఒకటి ప్రయోగాలకు సిద్ధం కాకపోవడమే దీనికి కారణమని వారు పేర్కొన్నారు. పిఎస్‌ఎల్‌వి సి-40 రాకెట్ మనదేశానికి చెందిన కార్టొశాట్-2ఇ ఉపగ్రహంతో పాటు మరో రెండు మైక్రోశాటిలైట్లను, విదేశాలకు చెందిన 28 ఉపగ్రహాలను కక్ష్యలోకి మోసుకెళ్లనుంది. ఇందులో 25 ఉపగ్రహాలు నానో, మరో మూడు మైక్రో శాటిలైట్లున్నాయి.



ఆర్థిక సాయం చేస్తున్న చైర్‌పర్సన్ దొంతు శారద

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-వెంకటగిరిరూరల్

స్థానిక 12వవార్డులో కొడవల నిర్మలమ్మ గురువారం మృతి చెందింది. ఆమె కుటుం బానికి చైర్‌పర్సన్ దొంతు శారద రూ.3వేలు ఆర్థికసాయం చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదల అంత్యక్రియల ఖర్చుల కోసం సహాయం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆనంతరం కుటుంబ సభ్యులను పరా మర్శిం చారు. ఆమె వెంట పద్మశాలీ సేవాసంఘం కోశాధికారి దొంతు గోపి తదితరులున్నారు.



చంద్రన్న కానుక పంపిణీ

నెల్లూరు 21వ డివిజన్‌లో కార్పొరేటర్ నూనె మల్లికార్జున యాదవ్ గురువారం చంద్రన్న కానుక పంపిణీ చేశారు. సంక్రాంతి పండుగ ఆనందంగా జరపుకోవాలిన ఆకాంక్షించారు. ప్రజాశక్తి - నెల్లూరుసిటీ

టిడిపి హయాంలోనే అభివృద్ధి : పోలంరెడ్డి

విడవలూరు: టిడిపి హయాంలోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని కోవూరు ఎంఎల్‌ఎ పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి గురువారం పేర్కొన్నారు. విడవలూరు మండలం రామతీర్థం , కొడవలూరు మండలం తలమంచిలో గురువారం జన్మభూమి నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రాభివృద్ధికి అధికారులు భాగస్వాములై ముందుకుపోతున్నామన్నారు. మరుగుదొడ్లు ఇప్పటివరకు 48 లక్షల కుటుంబాలను గుర్తించడం జరిగిందని అందులో భాగంగా రూ.30లక్షల మరుగుదొడ్లను పూర్తిచేసినట్లు ఆయన తెలిపారు. మిగతావి కూడా త్వరలోనే పూర్తిచేసి వందశాతం బహిరంగ మలవిసర్జన లేకుండా చేసి ఆడపిల్లల ఆత్మగౌరవాన్ని కాపాడాలన్నదే ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో కోవూరు మార్కెటింగ్ ఛైర్మన్ రామిరెడ్డి విజయభానురెడ్డి, విడవలూరు జెడ్‌పిటిసి చిమట రమాదేవి, సర్పంచ్ చిమట వెంకటేశ్వర్లు, ఎంపిపి అలివేలమ్మ, బిసిసెల్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, ఎంపిటిసి దాసరి అరుణ, పాశం శ్రీహరిరెడ్డి, పలుశాఖల అధికారులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు పాల్గొన్నారు.

బుచ్చిరెడ్డిపాళెంలో..

బుచ్చిరెడ్డిపాళెం మండలం నాగాయగుంట, మునులపూడిలో గురువారం జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ఎంపిడిఒ సుజాత పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు అందిపుచ్చుకోవాలన్నారు. ప్రభుత్వ పథకాల అమలులో లోపాలను సవరించి అర్హులైన వారినందరికీ న్యాయం జరిగేలా చూడాల్సిన భాధ్యత అధికారులపై ఉందన్నారు. రేషన్‌కార్డులు, పింఛన్లు, ఎన్టీఆర్ గృహాలు, ఇళ్ల స్థలాలు లేని వారు వినతుల రూపంలో అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. వాటిని ప్రభుత్వం పరిశీలనకు పంపి పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీలు పౌష్టికాహారం స్టాళ్లను ఏర్పాటు చేశారు. స్థానిక వైద్య ఆరోగ్యశాఖ వైద్య సిభిరం నిర్వహించి ప్రజలకు వైద్య సేవలు అందించింది. పలువురు గర్భిణీలకు అధికారుల ఆధ్వర్యంలో సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు రవీంద్రబాబు, ఏవో నీరజ, సిడిపివో సౌజన్య, ఐకేపి ఏపియం సుమన, అన్ని శాఖల అధికారులు, స్థానిక నాయకులు, జన్మభూమి కమిటీ సభ్యులు బత్తల శ్రీనివాసులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

110 అర్జీలు: నాగాయగుంట, మునులపూడి గ్రామాలలో జరిగిన జన్మభూమి మావూరు కార్యక్రమంలో 110 అర్జీలు వచ్చినట్లు ఎంపిడీవో సుజాత తెలిపారు. వాటిలో రేషన్ కార్డులకు 32, పింఛన్ల కొరకు 22, ఎన్టీఆర్ గృహాలకు 35, ఇళ్లస్థలాలు, స్థలవివాదాలపై మిగతా అర్జీలు వచ్చాయని వివరించారు.

పెళ్లకూరులో..

పెళ్లకూరు: చావలి, కుల్లూరులో జన్మభూమి కార్యక్రమం జరిగింది. చావలిలో జరిగిన కార్యక్రమంలో మాజీ మంత్రి పరసా రత్నం పాల్గొన్నారు. కుల్లూరులో జరిగిన కార్యక్రమంలో తహశీల్దార్ నాగరాజ్యలక్ష్మి ఆధ్వర్యాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్త రేషన్‌కార్డులు అందజేశారు. చంద్రన్న కానుక కిట్లు అందజేశారు. వివిధ సమస్యలపై 45 వినతిపత్రాలు వచ్చాయి.



మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ కురుగొండ్ల రామకృష్ణ

వెంకటగిరి అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-వెంకటగిరి

వెంకటగిరి సమగ్ర అభివృద్ధికి కృషిచేస్తున్నట్లు స్థానిక ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. గురువారం పట్టణ పరిధిలోని 7,8,9వార్డుల్లో మాఊరు, జన్మభూమి కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నీ వార్డుల్లో ఎస్‌సి,ఎస్‌టి సబ్‌ప్లాన్ కింద కోట్లాది రూపాయిలతో సిమెంట్‌రోడ్లు, డ్రైనేజీ పనులు శరవేగంగా చేస్తున్నట్లు పేర్కొన్నారు. రూ.12కోట్ల తో నాలుగు లైను రోడ్డు, సెంట్రల్‌లైటింగ్ పనులు జరుగుతున్నట్లు తెలియజేశారు. జన్మభూమిలో వచ్చిన సమస్యలన్నీ వెంటనే పరిష్కరించే విధంగా కమిషనర్ నరేంద్రకుమార్‌ను ఆదేశించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ దొంతు శారద, వైఎస్ చైర్మన్ బీరం రాజేశ్వరరావు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు, విద్యార్థులు

విద్యార్థులు ర్యాలీ

నెల్లూరుసిటీ : స్థానిక కెఎసి జూనియర్ కళాశాల విద్యార్థులు గురువారం జన్మభూమి- మా ఊరు ర్యాలీ నిర్వహించారు. కళాశాల నుంచి ప్రారంభమైన ర్యాలీ స్టోన్ హౌస్‌పేట మీదుగా ఆత్మకూరు బస్టాండు వరకు కొనసాగింది. ఆర్‌ఐఒ బాబూజాకబ్, ఇంటర్ విద్య ఆర్‌జెడి పరంధామయ్య, డీవీఈఒ భీమా వెంకయ్య ర్యాలీ ముందుభాగాన నిలిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బహిరంగ మలవిసర్జన సాంఘిక దురాచారమన్నారు. దీనిని రూపు మాపి స్వచ్ఛఆంధ్రను ఆవిష్కరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులురెడ్డి, కళాశాల జన్మభూమి సమన్వయకర్త హనుమంతరావు పాల్గొన్నారు.

కాపుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

వెంకటగిరి:కాపులను అన్నీ విధాల అభివృద్ధి చేసిన ఘనత చంద్రబాబుదేనని స్టేట్ ఉమెన్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరక్టర్ మల్లినిర్మల తెలిపారు. గురువారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో కాపు మహిళలకు అందజేస్తున్న కుట్టుమిషన్లను ఆమె పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ కాపు కార్పొరేషన్ పెట్టి రూ. 1000కోట్లు నిధులు కేటాయించిన ఘనత టిడిపికే దక్కిందన్నారు. అసెంబ్లీలో కాపులను బిసీగా మార్చాలని తీర్మానించి కేంద్ర కమిటి పంపారన్నారు. కాపు ఉద్యమనేత ముద్రగడ వారిని తప్పు దారిపట్టిస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం తీర్మానించడము వరకేనని పార్లమెంట్ తీర్మానించి ఆమోదం జరగాలన్నారు. కాపులకు ఎవరైన మేలు చేశారంటే ఒక్క టిడిపిపార్టీనని తెలిపారు. ఆమె వెంట నెల్లూరు మహిళా ప్రాంగణం మేనేజర్ విజయకుమారి తదితరులున్నారు.


ఆపరేషన్ చేసిన డాక్టర్లు

'అపోలో'లో క్లిష్టమైన శస్త్రచికిత్స

ప్రజాశక్తి - నెల్లూరు అర్బన్

103 ఏళ్ల వృద్ధురాలికి చేసిన తుంటి ఆపరేషన్ విజయవంతమైందని అపోలో స్పెషాలిటీ ఆస్పత్రి ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ వివేకానందరెడ్డి తెలిపారు. గురువారం ఆస్పత్రిలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలోని టిపి గూడూరు మండలం సౌత్ అములూరుకు చెందిన గాలి సుబ్బమ్మకు 103 ఏళ్ల వయసులో తుంటి ఎముక విరిగిందన్నారు. దీంతో ఆమె నడవలేని స్థితికి చేరుకుని విపరీతమైన నొప్పితో బాధపడుతూ ఉండేదన్నారు. దీనిని గమనించిన ఆమె కుటుంబ సభ్యులు మహా నగరాల్లోని ఆస్పత్రులకు తీసుకెళ్లినా ఫలితం లేక పోయిందన్నారు. ఆమెకు ట్రోకాంటిక్ బోన్‌కు ఆపరేషన్ చేయాల్సి రావడంతో ఇంత వయస్సు ఉన్న ఆమెకు ఎనస్థీషియా ఇచ్చి ఆపరేషన్ చేయడం కష్టమని చాలా మంది వైద్యులు తెలిపారన్నారు. చివరి ప్రయత్నంగా ఆమె కుటుంబ సభ్యులు నెల్లూరు అపోలో ఆస్పత్రికి తీసుకు వచ్చారన్నారు. ఈ కేసును ప్రతి ష్టాత్మకంగా తీసుకున్న తాను అనస్థీషియా డాక్టర్ ఎంవిఎస్ చైతన్య సహకారంతో తుంటి ఎముకను సరిచేసి ఆపరేషన్‌ను విజయవంతంగా ముగించామన్నారు. ఇప్పుడు సుబ్బమ్మ ఆరోగ్యంతో ఉందన్నారు. వయసు పైబడిన వారికి హిప్ ఆపరేషన్ చేయడం కష్టమని, తాము ఈ ఆపరేషన్‌ను విజయవంతం చేశామన్నారు. 2017 డిసెంబర్ 19న సుబ్బమ్మకు ఆపరేషన్ చేసినట్లు తెలిపారు. అపోలో ఆస్పత్రిలో మోకాళ్లు, భుజాలకు సంబంధించి ఆర్థ్రోస్కోపిక్ విధానాల ద్వారా లిగమెంట్, మోనిస్కస్, రొటేటార్ కఫ్ టెడాన్ రిపూర్ సర్జరీలు విజయవంతగా చేస్తున్నట్లు తెలిపారు ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.


రైతు రథాలను పంపిణీ చేస్తున్న సోమిరెడ్డి

ఆర్థిక ఇబ్బందులున్నా అభివృద్ధి పథంలోకి

ప్రజాశక్తి - ముత్తుకూరు

ఆర్థిక ఇబ్బందులున్నా అభివృద్ధి పనులను రాష్ట్ర ప్రభుత్వం చేపడుతుందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని తాళ్లపూడి, మామిడిపూడి పంచాయతీల్లో జరిగిన జన్మభూమి మాఊరు గ్రామ సభల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తాళ్లపూడిలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడూతూ రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులున్నా అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఒక వైపు సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్నామన్నారు. అన్ని కార్పొరేషన్‌లకు బడ్జెట్ అధికం చేసి, నిరుద్యోగులు స్వయం ఉపాధి పొందేందుకు రుణాలను మంజూరు చేశామని తెలిపారు. అనంతరం గ్రామంలో ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మామిడిపూడిలో సిమెంటు రోడ్డును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు వేణుంబాక వెంకట శేషారెడ్డి, మునుకూరు రవికుమార్‌రెడ్డి, ఈదూరు రామ్మోహన్‌రెడ్డి, దువ్వూరు విశ్వమోహన్‌రెడ్డి, మాచిరెడ్డి శ్రీధర్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, వేళపాళెం సుబ్రమణ్యంరెడ్డి, వంశీధర్‌రెడ్డి, ఎంపిటిసి సభ్యులు కోడి సుశీల, సర్పంచ్ కుమారి తదితరులు పాల్గొన్నారు.

సిఐటియు నాయకుడు కృష్ణయ్య మృతి

ప్రజాశక్తి - విడవలూరు

సిఐటియు నాయకులు గుర్రం కృష్ణయ్య గురువారం అనారోగ్యంతో కొడవలూరులో మృతి చెందారు. ఆయన ప్రైవేటు బస్సు సర్వీసుల్లో విడవలూరు మండలం రామతీర్థం రూటుపై కండక్టర్‌గా పనిచేస్తూ ప్రైవేటు బస్ వర్కర్స్ యూనియన్‌ను ఏర్పాటు చేశారు. ఉద్యమాల్లో ముందుండి సిఐటియులో చురుగ్గా పనిచేసేవారు. అప్పట్లోనే సిఐటియులో ఉంటూ రామతీర్థం, చౌకచర్ల, దండిగుంట, వావిళ్ల గ్రామాలలోని వ్యవసాయ కార్మికులు, కూలీ, భూమి పోరాటాల్లో ఆందోళనల్లో కీలకపాత్ర వహించారు. ఆ తర్వాత బస్ సర్వీసులను జాతీయకరణం చేసిన తర్వాత ఆర్‌టిసిలో ఎస్‌డబ్ల్యుఎఫ్ యూనియన్‌ను నిర్మించడంలో ముఖ్యమైన పాత్ర పోషించారు. ఉద్యోగ విరమణ అనంతరం కార్మిక ఉద్యమాల్లో ప్రత్యక్ష సంబంధం కలిగి పని చేసేవారు.

నాయకుల నివాళులు

కొడవలూరులో కృష్ణయ్య భౌతికకాయాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్ర రాజగోపాల్, సిఐటియు అధ్యక్షులు కత్తి శ్రీనివాసులు, కార్యదర్శి ఎం.మోహన్‌రావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జొన్నలగడ్డ వెంకమరాజు, మాదాల వెంకటేశ్వర్లు, మూలం రమేష్ సందర్శించి నివాళులర్పించారు. అదేవిధంగా జిల్లా కమిటీ సభ్యులు గోనె దయాకర్, జడ్డా మస్తానయ్య, నెల్లూరు రీజనల్ ఎస్‌డబ్ల్యుఎఫ్ నాయకులు కట్టా సుబ్రహ్మణ్యం, ఎం.నాగేంద్ర, సిఐటియు జిల్లా నాయకులు కె.అజయ్‌కుమార్, కొడవలూరు మండల సిఐటియు కార్యదర్శి కె.నరసింహం, 1, 2 ఆర్‌టిసి డిపోల ఎస్‌డబ్ల్యుఎఫ్ నాయకులు సందర్శించి నివాళులర్పించారు.


నివాళులర్పిస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్ర రాజగోపాల్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.మోహనరావు, మాదాల వెంకటేశ్వర్లు, మూలం రమేష్

రూ.2లకే మినరల్ వాటర్ : మంత్రి నారాయణ



మాట్లాడుతున్న మంత్రి నారాయణ

ప్రజాశక్తి - నెల్లూరు సిటీ

నగర కార్పొరేషన్ పరిధిలోని ప్రజలకు రెండు రూపాయలకే 20 లీటర్ల మినరల్ వాటర్‌ను అందించేందుకు ప్రణాళిక రూపొందించామని పురపాలక శాఖ మంత్రి నారాయణ తెలిపారు. గురువారం 43వ డివిజన్ కోటమిట్ట ప్రాంతంలో జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.21 కోట్ల రూపాయలతో ఈ మినరల్ వాటర్ అందించే కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. నాలుగు నెలల్లో దీనికి సంబంధించి పనులు పూర్తవుతాయని తెలిపారు. మైనారిటీ విద్యార్థినుల కోసం జెండా వీధిలోని పిఎన్ఎం పాఠశాల ఆవరణలో వచ్చే విద్యా సంవత్సరం నుంచి జూనియర్ కాలేజీ ప్రారంభమవుతుందన్నారు. నగరంలోని 54 వార్డుల్లో ఉన్న ప్రతి పేదవానికి పక్కా ఇళు ఏర్పాటు చేస్తామన్నారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలకు సంబంధించి 74 వేల 278 ఇళ్లను మంజూరు చేశామన్నారు. స్వచ్ఛాంధ్రప్రదేశ్ ఏర్పాటులో నిర్ణీత గడువు కంటే ముందజలో ఉన్నామని, జిల్లా బహిరంగ మల విసర్జన రహిత జిల్లాగా ప్రథమ స్థానంలో ఉందన్నారు. ఎంఎల్‌సి బీద రవిచంద్ర మాట్లాడుతూ మైనారిటీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ ఫిబ్రవరి మొదటి వారంలో అర్హులైన వారికి రేషన్ కార్డులు, పింఛన్లు, పక్కాగృహాలు మంజూరు చేస్తామన్నారు. నగర మేయర్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ జన్మభూమి కార్యక్రమం ప్రజా సమస్యల పరిష్కారానికి వేదిక అని అన్నారు. మైనారిటీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.840 కోట్లు మంజూరు చేసిందన్నారు. కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమిషనర్ అలీంభాష, కార్పొరేటర్లు శైలజ, ఖలీల్ అహ్మద్, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ చాట్ల నరసింహారావు, మాజీ ఎంఎల్ఎ ముంగమూరు శ్రీధరకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

మహిళలందరికీ ఆదర్శం సావిత్రిబాయి పూలే

ప్రజాశక్తి-పొదలకూరు

మహిళలందరికీ సావిత్రిబాయి పూలే ఆదర్శమని యుటిఎఫ్ నాయకులు అన్నారు. గురువారం స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో పూలే జయంతి వేడుకలు జరిగాయి. దీనికి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.నవకోటేశ్వరరావు హాజరయ్యారు. సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 19వ శతాబ్దంలోనే మహిళల్లో చైతన్యం తెచ్చిన మహా మనిషి సావిత్రిబాయిపూలే అని పేర్కొన్నారు. దేశంలోనే తొలి మహిళా ఉపాధాయురాలనీ, అప్పటి పరిస్థితితులకు అనుగుణంగా మారువేషంలో వెళ్లి విద్యా బోధన చేసేవారన్నారు. ఆమెను ఉపాధ్యాయులందరూ స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు పి.సుభాషిణి, బి.వెంకటేశ్వర్లు, నాయకులు కె.వెంకటేశ్వర్లు, నాగయ్య, విక్టోరియా రాణి, రజనిబాయి, వనమాలి, జయరామయ్య, పుల్లయ్య, రవి, సుధాకర్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కోటేశ్వరరావు

అధికారులూ జాగ్రత్త : ఎంఎల్ఎ గౌతమ్‌రెడ్డి


మాట్లాడుతున్న గౌతంరెడ్డి

ఎఎస్‌పేట: ఆత్మకూరు నియోజకవర్గంలో అన్ని శాఖల అధికారులు జాగ్రత్తగా ఉండాలని ఆత్మకూరు ఎంఎల్ఎ మేకపాటి గౌతమ్‌రెడ్డి హెచ్చరించారు. మండలంలోని గుంపర్లపాడు, జమ్మవరం గ్రామాల్లో బుధవారం గ్రామసభలను నిర్వహించారు. గుంపర్లపాడులో జరిగిన జన్మభూమి సభలో ఆయన పాల్గొన్నారు. తొలుత సిఎం సందేశాన్ని వినిపించి ప్రజా సమస్యలపై అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గంలో పెన్షన్లు, ఇళ్లు, రేషన్‌కార్డులు, సబ్సిడీ రుణాల మంజూరులో కమిటీల పేరుతో అధికారులు పారదర్శకత పాటించడం లేదన్నారు. అధికార పార్టీకి అనుకూలంగా పనిచేయడం ప్రజాస్వామ్యంలో తగదని హెచ్చరించారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ పందిళ్లపల్లి సుబ్బారెడ్డి, జెడ్‌పిటిసి హాజరత్తమ్మ, స్పెషల్ ఆఫీసర్ నారాయణమ్మ పాల్గొన్నారు.

జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలు

ప్రజాశక్తి-సంగం

సంగంలోని జెడ్‌పి ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు 11,12 తేదీల్లో నిర్వహిస్తున్నట్లు టిఎన్ఎస్ఎఫ్ నాయకులు తేజానాయుడు తెలిపారు. వింజం శ్రీహరి జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న ఈ పోటీల్లో విజేతలకు మొదటి బహుమతి కింద రూ. ఏడువేలు, రెండో బహుమతి రూ. అయిదువేలు, మూడో బహుమతి రూ. మూడు వేలు, నాలుగో బహుమతి రూ. రెండు వేలు, అయిదో బహుమతి రూ. వెయ్యి అందజేస్తామన్నారు.

సిపిఎం నాయకుడి మృతి

ప్రజాశక్తి-సంగం

కొరిమెర్ల గ్రామంలో సీనియర్ సిపిఎం నాయకుడు ఆత్మకూరు లక్ష్మయ్య (60) గుండెపోటుతో గురువారం మృతి చెందారు. సిపిఎం కోవూరు కార్యదర్శి జొన్నలగడ్డ వెంకమరాజు, సిపిఎం మండల నాయకులు అంకయ్య మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

ఎస్‌టియు సభ్యత్వ నమోదు

ప్రజాశక్తి-సీతారామపురం

ఎస్‌టియు ఉపాధ్యాయ యూనియన్ గురువారం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఎస్‌టియు యూనియన్ మండల అధ్యక్షుడు రాజు, ప్రధాన కార్యదర్శి ఏడుకొండలు ఆధ్వర్యంలో సీతారామపురంలోని పాఠశాలల్లో సభ్యత్వం నమోదు చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సుందరం, శ్రీనివాసరాజు, పి.బాలచంద్రుడు, జి.సురేష్, టి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.